ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 7
ప్రకాశం జిల్లా వార్తలు
ఆదివారం 30, మార్చి 2025



నేడు ఉగాది

ముంగిళ్లలో మామిడి తోరణాల ముందారం..
షడ్రుచుల సంగమ భరితం..
పండితోత్తముల పంచాంగ శ్రవణం..
తెలుగు సంవత్సరానికి స్వాగత గీతం..
విశ్వానికి ఆనందోత్సాహాల విశ్వావసు
నామ సంవత్సరానికి స్వాగతం..

పండుగ సందర్భంగా ప్రత్యేక కథనం 9వ పేజీలో





విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న జాళ్లపాలెంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మఠం

జాళ్లపాలెంకు తిరునాళ్ల శోభ


కొండపి మండలం జాళ్లపాలెంలోని వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల ఆదివారం జరగనుంది. భారీగా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. రాత్రికి ఐదు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. ఒంగోలు, పొదిలి, కందుకూరు డిపోల నుంచి జాళ్లపాలెంనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. తిరునాళ్ల సందర్భంగా మఠాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. 9

ఆవిర్భావ సంబరం

జిల్లావ్యాప్తంగా శనివారం పసుపు జెండాలు రెపరెపలాడాయి. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఊరూవాడా వేడుకలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు టీడీపీ ముఖ్యనాయకులు హాజరయ్యారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు చేశారు. సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ ఘనకీర్తిని, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట, నాయకులు



మర్రిపూడిలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి స్వామి, పార్టీ నాయకులు

ఊరూవాడా పసుపు జెండా రెపరెపలు

- జిల్లా అంతటా ఘనంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు
- ముఖ్య నాయకులు హాజరు
- జెండా ఆవిష్కరణలు, కేక్ కటింగ్‌లు
- పలుచోట్ల అన్నదానాలు
- మహానేత ఎన్టీఆర్‌కు నివాళులు
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందన్న నేతలు

ఒంగోలు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. నాలుగు దశాబ్దాలకుపైగా ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత రాష్ట్రంతోపాటు జాతీయ రాజకీయాలలో తెలుగుదేశం పార్టీ పాత్రను ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభలు, సమావేశాల్లో పార్టీ నేతలు శ్లాఘించారు. అలాగే రాష్ట్రంలో.. ప్రత్యేకించి జిల్లాలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన కార్యక్రమాలను వివరించారు. సాగు, తాగునీటి రంగాలతోపాటు విద్య, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక రంగాలలో ప్రగతి టీడీపీ కాలంలోనే జరిగిందని గుర్తుచేశారు. పేదరిక నిర్మూలనే అంతిమ లక్ష్యంగా రాష్ట్రంలో టీడీపీ చేపడుతున్న ప్రణాళికాబద్ధ కార్యక్రమాలను వివరించారు. అవినీతి, అక్రమాలకు, దౌర్జన్యాలకు నిలయంగా గత వైసీపీ పాలన సాగిందన్నారు. దాని నుంచి విముక్తి కల్పించేందుకు ప్రజల పక్షాన టీడీపీ నిలిచి విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వైసీపీ వంటి పార్టీకి, జగన్‌లాంటి నాయకులకు స్థానం లేకుండా చేయాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

వేడుకల్లో పాల్గొన్న మంత్రి

జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో మంత్రి నుంచి సాధారణ కార్యకర్త వరకూ ఉత్సాహంగా

మిగతా 8వ పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.27 (ఆదివారం సాయంత్రం)
సహర్ : 4.46 (సోమవారం ఉదయం)

మార్చిలోనే మంటలు



- 20 మండలాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు
- పెద్దారవీడులో 43.5 డిగ్రీలు నమోదు
- ప్రజానీకం ఇక్కట్లు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శనివారం ఎండలు మండి పోయాయి. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు సుర్రుమనిపించాడు. మధ్యాహ్నానికి మోతాదు పెంచాడు. దీంతో ప్రజానీకం గడపదాటి బయటకు వచ్చేందుకు భయపడిపోయారు. మార్చిలోనే మంటలు మొదలవడంతో మున్ముందు పరిస్థితిని ఊహించుకొని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 20 మండలాల్లో శనివారం 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెద్దారవీడులో అత్యధికంగా 43.5 డిగ్రీల ఎండకాచింది. ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు ఉక్కపోత ఉండటంతో ప్రజలు శీతలపానీయాలు తాగి సేదతీరుతున్నారు.

జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన మండలాలు

మండలం	గరిష్ఠ ఉష్ణోగ్రత	మండలం	గరిష్ఠ ఉష్ణోగ్రత
పెద్దారవీడు	43.5	మర్రిపూడి	40.5
కొమరోలు	42.6	పామూరు	40.5
బేస్తవారపేట	42.6	పీసీపల్లి	40.5
కనిగిరి	41.7	దోర్నాల	40.4
వై.పాలెం	41.5	పొన్నలూరు	40.3
దొనకొండ	41.4	దర్శి	40.2
మార్కాపురం	41.2	చీమకుర్తి	40.1
కంభం	40.8	కొత్తపట్నం	40.1



ఢిల్లీలో స్కోచ్ అవార్డు అందుకుంటున్న కలెక్టర్ అన్సారియా

బంగారు బాల్యంకు స్కోచ్ అవార్డు

- ఢిల్లీలో అందుకున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అమలవుతున్న బంగారు బాల్యం కార్యక్రమానికి కలెక్టర్ తమీమ్ అన్సారియాకు స్కోచ్ అవార్డు లభించింది. ఢిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆ అవార్డును నిర్వాహకుల నుంచి ఆమె అందుకున్నారు. కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా గతేడాది జూన్ 27న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాపై అవగాహన కోసం విస్తృతంగా పర్యటనలు చేశారు. పశ్చిమప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించారు. బాలికల్లో పౌష్టికాహార లోపం ఉండటాన్ని కూడా గమనించారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు బంగారు బాల్యం పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, మంత్రి డాక్టర్ స్వామి ఆధ్వర్యంలో గతేడాది ఆగస్టు 29న ఒంగోలులో ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బాల్యవివాహాల నిరోధంతోపాటు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయించారు. వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థలతోపాటు పలు రంగాల ప్రముఖులను కూడా భాగస్వామ్యం చేశారు. కార్యక్రమం గురించి ఐసీడీఎస్ ద్వారా కలెక్టర్ స్కోచ్ సంస్థకు పంపారు. బంగారు బాల్యం నేపథ్యం, లక్ష్యాలు, అమలు తీరు, సాధిస్తున్న పురోగతిని ఆ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. మరోవైపు కలెక్టర్ ప్రజెంటేషన్‌తోపాటు ప్రజాభిప్రాయం, నిపుణుల ఓటింగ్‌ను కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది. జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా కృషి చేసిన కలెక్టర్ అన్సారియాకు మంత్రి స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ఈకేవైసీకి గడువు పెంపు



- వచ్చే నెలాఖరు వరకూ అవకాశం
- ప్రభుత్వం ఉత్తర్వులు
- రేషన్ పంపిణీ సమయంలోనూ చేయించుకోవచ్చు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఊరటనిచ్చే కబురు. ఏప్రిల్ ఆఖరు వరకు ఈకేవైసీ చేయించుకునేందుకు గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేషన్‌ను పటిష్ఠంగా పంపిణీ చేసేందుకు కార్డులో ఉన్న సభ్యులందరికీ ఈకేవైసీ ఉండాలని వారం క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో అందుకు అనుగుణంగా రేషన్‌షాపుల డీలర్ల ద్వారా ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపట్టారు. సమయం తక్కువగా ఉండటం, ఆధార్ కార్డులు తీసుకొని కుటుంబ సభ్యులంతా కలిసి రావాలని డీలర్లు చెప్పడంతో కార్డుదారుల్లో గందరగోళం నెలకొంది. ఇదే తంతు రాష్ట్రవ్యాప్తంగా ఉండటంతో ప్రభుత్వం స్పందించి ఈకేవైసీ చేయించుకునేందుకు వచ్చే నెలాఖరు వరకు గడువు పెంచింది. మరోవైపు ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో రేషన్ పంపిణీ జరగనున్న నేపథ్యంలో తమ నివాసాల వద్దకు వచ్చే ఎండీయూ (మొబైల్ వాహనాల) ఆపరేటర్ల వద్ద కూడా కార్డుదారులు ఈకేవైసీ చేయించుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 6.61లక్షల కార్డులు ఉండగా వాటి పరిధిలో 19.38 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వారిలో 17.32 లక్షల మందికి ఈకేవైసీ ఉండగా 2.05 లక్షల మందికి లేదు. వారం వ్యవధిలో 27,225 మందికి ఈకేవైసీ చేయగా ఇంకా సుమారు 80వేల మంది వరకూ పెండింగ్‌లో ఉన్నారు. అలాంటి వారంతా వచ్చే నెలాఖరులోపు చేయించుకోవచ్చు.

ఎలాంటి ఆందోళన వద్దు

జిల్లాలో ఈకేవైసీ లేని కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బియ్యం పంపిణీ చేసే సమయంలో ఎండీయూ ఆపరేటర్ల వద్ద కూడా ఈకేవైసీ చేయించుకోవచ్చు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈకేవైసీ లేని సభ్యులందరూ వచ్చే నెలాఖరులోపు చేయించుకోవాలి.

పద్మశ్రీ,
జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

పింఛన్ సొమ్ము రెడీ



- ఏప్రిల్ ఒకటిన పంపిణీ
- వరుస బ్యాంకు సెలవులతో ముందుగానే డబ్బులు డ్రా చేసిన సిబ్బంది

ఒంగోలు నగరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకులకు వరుస సెలవులు వచ్చినప్పటికీ ఏప్రిల్ ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎన్టీఆర్ భరోసా కింద ఇస్తున్న పింఛన్ల పంపిణీని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పింఛన్‌దారుల చేతికి ఒకటో తేదీన సొమ్మును అందించాల్సిందేనని నిర్ణయించింది. ఒకటో తేదీ ఆదివారం అయితే ముందు రోజునే పంపిణీ చేస్తోంది. కాగా ఏప్రిల్ ఒకటో తేదీన పింఛన్లను పంపిణీ చేసేందుకు బ్యాంకులకు వరుస సెలవులు రావడంతో జిల్లాలోని సచివాలయ సిబ్బంది రెండురోజుల ముందుగానే సొమ్మును డ్రా చేశారు. ఈనెల 30వతేదీన ఆదివారం..పైగా ఉగాది పర్వదినం కావడంతో బ్యాంకులు పనిచేయవు. 31వతేదీన రంజాన్ పండుగ సందర్భంగా కూడా బ్యాంకులకు సెలవే. దీంతో 30, 31వ తేదీన బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసేందుకు అవకాశం లేదు. ఏప్రిల్ ఒకటో తేదీన డ్రా చేస్తే పంపిణీని ప్రారంభించేందుకు రెండో తేదీ అవుతుంది. కానీ రాష్ట్రప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకటో తేదీనే పింఛన్లను పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉంది. దీంతో జిల్లాలోని 717 సచివాలయాల సిబ్బంది శనివారం నాడే బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకుని ఒకటో తేదీన పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచుకున్నారు. ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో మొత్తం 2,84,684 మంది పింఛన్లు పొందుతున్నారు. అందుకోసం ప్రతి నెలా రూ.124.64 కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తోంది. ప్రతి నెలాఖరులో ఈ నిధులు విడుదలవుతాయి. ఈసారి మార్చి చివర్లో రెండు రోజులపాటు బ్యాంకులకు సెలవులు రావడంతో రాష్ట్రప్రభుత్వం కూడా ముందుగానే రూ.124.64కోట్లు జమ చేసింది. ఆ మొత్తాన్ని సచివాలయాల సిబ్బంది ముందుగానే డ్రా చేసుకున్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ ఉదయాన్నే పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు.

ఐదుగురికి కళారత్న పురస్కారాలు

- ఉగాది సందర్భంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం
- నేడు విజయవాడలో ప్రదానం

8

అక్రమ తవ్వకాలపై కేసు పెట్టాలి

- మైన్స్ డీడీ, తహసీల్దార్‌లకు పల్లామల్లి గ్రామస్థుల వినతి

8



నుజ్జునుజ్జయిన కారు ముందు భాగం

దూసుకొచ్చిన మృత్యువు

9లో

- కారును ఢీకొన్న మినీ వ్యాన్
- భట్టుపల్లి గ్రామానికి చెందిన అమ్మమ్మ, మనవడు మృతి.. ముగ్గురికి గాయాలు
- నెల్లూరు జిల్లా వరికుంటపాడు వద్ద ఘటన

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించం

● అధికారులకు మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి హెచ్చరిక

మర్రిపూడి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించబోమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అధికారులను హెచ్చరించారు. అటువంటి వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శనివారం మర్రిపూడి వచ్చిన ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా పాసుపుస్తకాలు మంజూరు చేయడం లేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి.. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని తహసీల్దార్ జ్వాలా నరసింహంను ప్రశ్నించారు. న్యాయబద్ధమైన వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పోర్టింగ్ సమస్యలపై ఆయన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు ఫోన్ చేసి మాట్లాడారు. త్వరలో మర్రిపూడికి వచ్చి వాటిని పరిష్కరిస్తానని జేసీ చెప్పినట్లు తెలిసింది. మర్రిపూడి గ్రామ కంఠం భూమిని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పలువురు స్వామిని కోరారు. ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక పంపామని తహసీల్దార్ సమాధానం ఇచ్చారు.

మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో ఆశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు వాపోయారు. మంత్రి స్వామి విద్యుత్ ఏఈ సుబ్బారెడ్డిని పిలిపించి జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. అక్కడి నుంచే ట్రాన్స్‌కో ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి మర్రిపూడి మండలానికి అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయాలని ఆదేశించారు.


తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడున్న మంత్రి స్వామి


సమావేశంలో పాల్గొన్న చైర్మన్,అధికారులు

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం

చీమకుర్తి, మార్చి29(ఆంధ్రజ్యోతి) : దాదాపు రూ.3కోట్లతో చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులను నిర్వహించటానికి వీలుగా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. చైర్మన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయలో నిర్వహించారు. అజెండాలోని అంశాలపై కౌన్సిల్‌లో చర్చించి ఆమోదం తెలిపారు. ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ.50లక్షలతో అభివృద్ధి పనుల నిర్వహణకు టెండర్లను ఆమోదించారు. అదేవిధంగా రూ.2.65కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నిధులును వినియోగించి పట్టణంలో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించటానికి వీలుగా మున్సిపాలిటీ తరపున నో అబ్జక్షన్ తెలుపుతూ కౌన్సిల్ తీర్మానించింది. దుకాణాల వద్ద రుసుంలను వసూలు చేసుకొనే హక్కుల విషయంలో కౌన్సిలర్ పాటిబండ గంగయ్య తన అభ్యంతరాన్ని సమావేశంలో వ్యక్తం చేశారు. తాము గతంలో చేసిన పనులకు చెందిన బిల్లులు చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై కౌన్సిలర్ భీమన వెంకట్రావు అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో నెలకొన్న విద్యుత్‌సమస్యలపై పలువురు కౌన్సిలర్లు నిలదీశారు. సమావేశంలో కమిషనర్ వై.రామకృష్ణయ్య, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహం తొలగింపు

ఒంగోలు క్రైం, మార్చి29(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కార్పొరేషన్ అధికారులు తొలగించారు. శనివారం రాత్రి టౌన్ ప్లానింగ్ అధికారులు స్థానిక కబాడీపాలెంలోని రైల్వేస్టేషన్ కు వెళ్లే దారిలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎక్స్‌కవేటర్‌తో తొలగించి తీసుకెళ్లారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి విజేష్, బీఆర్.గౌస్ తదితరులు అక్కడకి వచ్చి అధికారులపై మండిపడ్డారు. మాజీ ప్రధాని విగ్రహం తొలగించడం హేయమైన చర్యని, ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చేనేత వస్త్రాలపై 30శాతం తగ్గింపు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఆప్కో చేనేత వస్త్రాలపై 30శాతం ప్రత్యేక తగ్గింపుతో అమ్మకాలు చేస్తున్నట్లు ఆప్కో హ్యాండ్‌లూమ్ హౌస్ మేనేజర్ పి.వర్థిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నిరకాల చేనేత వస్త్రాలపై 50శాతం వరకు తగ్గింపు ఉందన్నారు. వెంకటగిరి, మాధవరం, రాజమండ్రి, బందరు, చీరాల, ఉప్పాడ, చీరలు, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, షర్టులు, టవల్స్ తదితర చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు. ఒంగోలులోని ట్రంకురోడ్డులో ఉన్న ఆప్కో హ్యాండ్‌లూమ్ షోరూంను సందర్శించి అవసరమైన చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు.

ఎంపీ వైవీకి ప్రముఖుల పరామర్శ

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ సభ్యుడు వైవీ. సుబ్బారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను శనివారం ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. ఇటీవల వైవీ మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ మృతిచెందడంతో స్థానిక లాయర్‌పేటలోని వైవీ నివాసంలో మాగుంట కలిసి పరామర్శించారు. పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కాగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్. సుధాకర్‌బాబు పరామర్శించారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం

మద్దిపాడు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): దొడ్డవరప్పాడులో శనివారం రాత్రి ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముప్పా రామారావు, షేక్ మస్తాన్, వాక జనార్ధన్‌రెడ్డి, శ్రీను సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆవిర్భావ సంబరం

(5వ పేజీ తరువాయి)

పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో జెండా ఆవిష్కరణ తోపాటు ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం నియోజకవర్గంలోని మండల కేంద్రాలైన పొన్నలూరు, మర్రిపూడిలో ఏర్పాటు చేసిన జరిగిన పాల్గొన్నారు. అదే నియోజకవర్గానికి చెందిన మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తొలుత మంత్రి స్వామితోపాటు స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలో కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం కొండపి, సింగరాయకొండ, టంగుటూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

ఒంగోలులో ఎంపీ మాగుంట

ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలులో టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన తొలుత భాగ్యనగర్ మూడో లైనులోని టీడీపీ పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మద్దిపాడులో జరిగిన కార్యక్రమంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఉన్న 39వ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ తోపాటు టీడీపీ మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల హాజరు

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆ నియోజకవర్గంలోని వెలిగండ్ల, సీఎస్‌పురం, పీసీపల్లిల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొనగా గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్ రెడ్డి పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ జెండాను ఆవిష్కరించారు. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పార్టీ నేత లలిత్‌సాగర్‌లు దర్శి, ముండ్లమూరు, దొనకొండలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు వైపాలెంలో జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అలాగే జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర వైపాలెంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పలు ఇతర మండల కేంద్రాలు, పట్టణాలతోపాటు అనేక గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

వైభవంగా కాటంరాజు తిరునాళ్ల

పెద్దారవీడు, మార్చి 29: మండలంలోని గుండంచర్ల సమీపంలో వెలసిన వేనూతల కాటమరాజు తిరునాళ్ల శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. యాదవుల ఇలవేల్పు కాటంరాజు, గంగాభవానీ అమ్మవార్లను ప్రత్యేకంగా అలకంరించి పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి ఉత్సవ విగ్రహాలకు నగరోత్సవం నిర్వహించారు.


ప్రత్యేకాలంకరణలో కాటమరాజు, గంగభవానీ అమ్మవారు

భక్తులు బొల్లావులతో వచ్చి పొంగళ్లు తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో రెండు, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ తవ్వకాలపై కేసు నమోదు చేయాలి

● మైన్స్ డీడీ, తహసీల్దార్‌లకు గ్రామస్థుల వినతి

చీమకుర్తి, మార్చి29(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా పరిమితికి మించి కొండపోరంబోకు భూముల్లో తవ్వకాలు జరిపినవారిపై కేసు నమోదు చేయాలని మైన్స్ డీడీ రాజశేఖర్, తహసీల్దార్ బ్రహ్మయ్యలకు పల్లామల్లి గ్రామస్థులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని పల్లామల్లి గ్రామపరిధిలో ఉన్న 33/2 సర్వే నంబర్‌లో ఉన్న కొండపోరంబోకు భూముల్లో అనుమతికి మించి మట్టిని తవ్వి తరలించిన వారిపై క్రిమినల్ కేసును నమోదు చేసేలా చర్యలు తీసుకోవటంతో పాటు అనుమతి ఇచ్చిన భూముల్లో నిబంధనలు మేరకు తవ్వకాలు జరిపేలా అధికారులు పర్యవేక్షించాలని గ్రామానికి చెందిన బెల్లం కొండ శ్రీనివాసరావు తదితరులు కోరారు. ఇటీవల అధికారులు జరిపిన సర్వేలో పరిమితికి మించి తవ్వకాలు జరిపినట్లు నిర్ధారణ అయిన విషయాన్ని పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

మరో 9హెక్టార్లలో తవ్వకాలకు దరఖాస్తు

బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి అవసరమైన ఎర్ర మట్టి కోసం తమకు కొత్తగా 9 హెక్టార్ల భూమిని పల్లామల్లి పరిధిలోని ప్రభుత్వ భుములల్లో కేటాయించాలని రోడ్ కాంట్రాక్ట్ పొందిన సంస్థ సబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు.

జిల్లా వాసులకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలు

ఒంగోలు (కల్చరల్), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : శ్రీవిశ్వావసు నామ ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న కళారత్న ఉగాది పురస్కారాలకు జిల్లా నుంచి ఐదుగురు ఎంపికయ్యారు. వారిలో ఒంగోలుకు చెందిన వారు ముగ్గురు కాగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇద్దరు ఉన్నారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలుగా ఉన్న తేళ్ల అరుణ, కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులకు సాహిత్యరంగంలో కళారత్న పురస్కారం లభించింది. అదేవిధంగా జిల్లా వాసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న టి.శంకర నారాయణకు హాస్యావధానంలో, ఒంగోలుకు చెందిన సీహెచ్.నాగేశ్వరమ్మ, జరుగుమల్లి మండలం దావగూడూరుకు చెందిన కపవరపు వెంకటేశ్వర్లుకు సంగీతంలో ఈ పురస్కారం లభించింది. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉగాది వేడుకలలో వారు పురస్కారాలను అందుకోనున్నారు. కాగా తేళ్ల అరుణ, డాక్టర్ అంకమ్మరావులను డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, సింహాద్రి జ్యోతిర్మయి, మారేపల్లి సూర్యకుమారి, బీరం అరుణ, కుర్రా ప్రసాద్ బాబు తదితర సాహిత్యవేత్తలు అభినందనలు తెలిపారు.


తేళ్ల అరుణ


నూనె అంకమ్మరావు

భూముల రీసర్వేపై అవగాహన ఉండాలి

ఒంగోలు(రూరల్), మార్చి29(ఆంధ్రజ్యోతి): భూముల రీసర్వేపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, కొలతల్లో తేడాలు ఉంటే తెలియజేయాలని తహసీల్దార్ వాసు కోరారు. శనివారం ఒంగోలు మండలం యరజర్లలో రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకంలో విస్తీర్ణానికి, రీసర్వే విస్తీర్ణంలో తేడాలు ఉంటే తక్షణమే 10(1) అప్లికేషన్ ద్వారా తెలపాలని, సమస్యను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీటీ శీలం శ్రీనివాసరావు, సర్వేయర్ విష్ణువర్ధన్, వీఆర్వో ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి ఘనసత్కారం

సంతనూతలపాడు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో క్రీడా పోటీల్లో జట్టు గెలుపులో మండలానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కీలకంగా వ్యవహరించారు. ఢిల్లీలో ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన ఖోఖో క్రీడాపోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల జట్టు పాల్గొని కాంశ్య పతకం సాధించింది. ఈ జట్టు గెలుపునకు మండలంలోని రుద్రవరం జడ్పీహైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కరిచేటి హనుమంతరావు ప్రతిభ కనబరిచి కాంశ్యపతకం సాధించడంలో కీలకభూమికను పోషించాడు. ఈ సందర్భంగా శనివారం స్థానిక స్కూలులో హనుమంతరావును హెచ్ఎం కె.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కూకట్ల శరత్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘనాయకులు శీనయ్య, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు ఘనంగా సత్కరించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా సాయిబాబా

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా పులివర్తి సాయిబాబా(పీఎస్‌బాబు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక గాంధీరోడ్డులో శనివారం జరిగిన విశ్వబ్రాహ్మణ నాయకుల ఆత్మీయ సమావేశానికి కట్ల వీరబ్రహ్మాచార్యులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా సాయిబాబాను ఎన్నుకోగా సంఘం ప్రధాన కార్యదర్శిగా సుతారం శ్రీనివాసులును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాయిబాబాను ఘనంగా సన్మానించారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యాసంవత్సరంలో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఫీజులు ఉండవన్నారు. ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఓసీ, బీసీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీవిద్యార్థులు రూ.150 రుసుం చెల్లించాలన్నారు. టెన్త్ మార్కులు, మెరిట్ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు ఎంపిక చేస్తారని తెలిపారు.

టీటీసీ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీటీసీ 42 రోజుల వేసవి శిక్షణ కోర్సులకు ఏప్రిల్ 3నుంచి 25లోపు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో కిరణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు విశాఖపట్నం, కాకినాడు, గుంటూరు, కడప, అనంతపురంలలో శిక్షణ ఇస్తారన్నారు. ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయ వెబ్‌సైట్‌లో 18నుంచి 45 ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు దరఖాస్తు ప్రింట్‌ను స్థానిక డీఈవో కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

జిల్లా అభివృద్ధిపై స్థాయీ సంఘ సమావేశంలో చర్చ

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అభివృద్ధితో పాటు చేపట్టాల్సిన పలు రకాల పనులపై జిల్లాస్థాయి సంఘ సమావేశాల్లో చర్చించారు. స్థానిక పాత జిల్లాపరిషత్ సమావేశపు హాలులో శనివారం జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షత జరిగిన సమావేశంలో అజెండాల వారీగా మూడు జిల్లాల అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సీఈవో చిరంజీవి, జడ్పీటీసీలు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థినులకు పోక్సోచట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు సీనియర్ సివిల్ న్యాయాధికారి సీహెచ్.రామకృష్ణ పలు రక్షణ చట్టాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిత, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డి.కళ్యాణి, పి.ఇందిర పాల్గొన్నారు.

క్విస్‌లో ఉగాది, రంజాన్ వేడుకలు

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ పండుగలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో ఉగాది పచ్చడి తయారు చేశారు. ముస్లిం విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ గాయత్రిలు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, నవనీత్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ ఉగాది శుభాకాంక్షలు

● రేపటి గ్రీవెన్స్ రద్దు

ఒంగోలు క్రైం, మార్చి29(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు ఎస్పీ ఏఆర్.దామోదర్ శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం ఉగాది పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా ఈనెల 31న జరగాల్సిన పోలీసు గ్రీవెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిందని, ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

ఒకేషనల్ పరీక్షకు 111 మంది గైర్హాజరు

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఒకేషనల్, ఓఎస్ఎస్‌సీ పేపరు-2 పరీక్షకు 111 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో కిరణ్‌కుమార్ తెలిపారు. పరీక్షకు 5029 మందికి 4918 మంది హాజరయ్యారు. కాగా ఒంగోలులోని రెండు పరీక్షా కేంద్రాలను డీఈవో సందర్శించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఆయన చెప్పారు.

మాగుంటను కలిసిన ఏపీపీ

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏపీపీ)గా నియమితులైన సీనియర్ న్యాయవాది పాలపర్తి శ్రీనారెడ్డి శనివారం స్థానిక మాగుంట కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట చేతుల మీదుగా ఆయన నియామక ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం ఎంపీని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


కాలినడకన శ్రీశైలం వెళ్తున్న కన్నడిగులు

శ్రీశైలానికి పోటెత్తిన కన్నడిగులు

పెద్దదోర్నాల, మార్చి29 (ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశైల మల్లన్నను దర్శించుకొనేందుకు భారీ సంఖ్యల్లో కన్నడ భక్తులు శనివారం పోటెత్తారు. ఈనెల 27వ తేదీ నుండి 31వరకు నిర్వహిస్తున్న ఉత్సవాల సందర్భంగా ఆదిదేవతలైన శ్రీశైల మలన్న భ్రమరాంభికదేవి అమ్మవారి దర్శనం కోసం కన్నడిగులు వారం రోజులుగా శ్రీశైలానికి తరలివెళ్తున్నారు. ప్రధానంగా జగజ్జనని గౌరీదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ మహా శివరాత్రి నాడు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిగిన తర్వాత పుట్టింటి చీర, సారెను అందజేసేందుకు వారు ఆరాటపడతారు. మొక్కులు మొక్కుకుని అధికసంఖ్యల్లో కాలినడకన నంద్యాల జిల్లా వెంకటాపురం నుంచి సుమారు 40 కిలోమీటర్లు ఎండను సైతం లెక్క చేయక నల్లమల అటవీ ప్రాంతం నుంచి శ్రీశైలానికి చేరుకుంటారు. ఈ క్రమంలో నల్లమల ఓంకార నాదంతో ప్రతిధ్వనిస్తోంది. 'ఓం నమఃశివాయ ధ్యానమల్లన్నా ఆదుకో' అంటూ ఆర్తితో శ్రీగిరికి చేరుకుంటారు. దర్శనానంతరం తిరిగి వెళ్లే క్రమంలో దోర్నాలలో రద్దీ ఏర్పడింది. వాహనాల రాకపోకలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

1 నుంచి ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బీమ్ సేవాసమితి, బీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ (అంబేడ్కర్) ట్రోఫీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దాసరి కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 8గంటలకు ఒంగోలు నగరం మంగమూరురోడ్ మర్రిచెట్టు వద్ద గల క్రీడామైదానంలో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు అందజేస్తామని, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఇస్తామని తెలిపారు. ఈనెల 30వ తేదీ సాయంత్రం లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు సెల్ : 9505690158 ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

జీవనోపాధులను మెరుగుపరుచుకోవాలి

● పీడీ నారాయణ

కొత్తపట్నం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రతి పొదుపు మహిళ జీవనోపాధులను మెరుగుపరుచుకునేందుకు వారికి ఏ విధమైన సహాయ సహకారం కావాలో తెలుసుకోవాలని జిల్లా వెలుగు పీడీ టి.నారాయణ కోరారు. శనివారం కొత్తపట్నం వెలుగు కార్యాలయంలో జరిగిన ఎన్యుమరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదుపుసంఘాల మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా వారికి ఏ అవసరం ఉందో సర్వే ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. వారి జీవనోపాధులు మెరుగుపరిచేందుకు అవసరమైన వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఏసమ్మ, ఏపీఎం విజయకుమారి పాల్గొన్నారు.

జిల్లాలో రహదారులకు మహర్దశ

● మరమ్మతులకు రూ.18 .75 కోట్లు మంజూరు


ఒంగోలు కార్పొరేషన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల బాగు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉగాది పండుగ పురస్కరించుకుని కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 225 రోడ్లకు సంబంధించి రూ.600కోట్లు విడుదల చేయగా, అందుల్లో జిల్లాలోని 52.41 కి.మీ మేర రోడ్ల మరమ్మతులకు రూ.18.75 కోట్లు కేటాయించింది. అర్అండ్‌బీ అధికారులు పనులు చేపట్టనున్నారు. గత వైసీపీ పాలనలో రోడ్లపై ప్రయాణం నరక ప్రాయంగా మారగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల మరమ్మతులకు కోసం ప్రాధాన్యత ఇచ్చి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోంది. దీంతో జిల్లాలో నియోజకవర్గాల వారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. సంతనూతలపాడు నియోజకవర్గానికి రూ.4.45కోట్లు, కొండపికి రూ.3.90 కోట్లు, కనిగిరికి రూ.3.5కోట్లు, దర్శికి రూ2.5 కోట్లు, యర్రగొండపాలెంకు రూ.6.1కోట్లు, గిద్దలూరుకు రూ.95 లక్షలు నిధులను కేటాయించారు.

ఉగాది.. మార్పునకు పునాది

ఉగాది అంటేనే తెలుగువారికి పెద్ద పండుగ. తెలుగుదనాన్ని అడుగడుగునా ప్రతిబింబించే సంప్రదాయలకు వేదిక ఉగాది పండుగ. ప్రతి ఇంటి వాకిట అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు, నలుగుపెట్టి అమ్మ చేయించే తలంటుస్నానాలు, జీవిత సారాన్ని తెలియజేసేలా తీపి, చేదు, పులుపు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనంతో తెలుగువారికే సొంతమనిపించేలా తయారుచేసిన 'ఉగాది పచ్చడి', నేటి నుంచి ఎవరెవరి జాతకాలు ఎలా మారబోతున్నాయి, పంటలు ఎలా పండనున్నాయి వంటివి పంచాంగ పఠనంతో చెప్పే వేదపండితులు, పండుగ ప్రాశస్త్యాన్ని, ప్రకృతి రమణీయతను తమ పద్య, గద్య కవితల ద్వారా హృద్యంగా వర్ణించే కవిసమ్మేళనాలు ఇన్ని ప్రత్యేకతల అచ్చ తెలుగు పండుగ 'ఉగాది'. ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పాడ్యమిని ఉగాది పర్వదినంగా యావత్ తెలుగువారు జరుపుకోవటం ఆనవాయితి. ఈ రోజునుంచే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుండగా, ఈ కొత్తసంవత్సరాన్ని శ్రీ విశ్వావసు నామ సంవత్సరంగా పిలవనున్నారు.

- తెలుగువారికి తొలి పండుగ
- నేటి నుంచి నూతన పంచాంగం అమలు
- ప్రకృతిలో మార్పులకు శ్రీకారం
- వసంత నవరాత్రులు ప్రారంభం
- నేడు ఉగాది పండుగ





పంచాగ శ్రవణం

ఇక ఉగాది పండుగ రోజున విశేషంగా చెప్పుకోదగిన కార్యక్రమం 'పంచాంగ శ్రవణం'. శ్రవణం అంటే వినటం. అంటే నూతన పంచాంగం ప్రకారం సంవత్సరంలో ఏఏ రాశులవారికి ఏఏ ఫలితాలు కలుగనున్నాయి, వర్షాలు మొదలైన ప్రకృతి వనరుల లభ్యత ఏవిధంగా ఉంటుంది, శుభకార్యాలకు మంచి ముహూర్తాలు ఎప్పుడెప్పుడు ఉన్నాయి వంటివి ఈ పంచాగం ద్వారా పండితులు మనకు ఈ రోజున తెలియజేస్తారు. తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే అయిదు అంగాలతో కూడినది కావటంతో దీనిని పంచాంగం అని పిలుస్తారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల పంచాంగాల పంపిణీ సైతం జరుగుతుంది. అదే విధంగా ఈ ఉగాది పండుగ అటు ప్రకృతి పరంగాను ఎంతో విశేషమైనది. ఇప్పటివరకు ఆకులురాలి మోడువారిన చెట్లు ఈ రోజునుంచి చిగురుతొడిగి ప్రకృతి పచ్చదనాన్ని అలముకుంటుంది. ఈ చైత్ర శుక్ల పాడ్యమి నుంచే వసంతరుతువు ప్రారంభమవుతుంది. చిగురించిన చెట్లపై నుంచి కుహూకుహూరావాలను వినిపించే కోయిల గానానికి మంత్రముగ్ధులు కానివారెవ్వరుంటారు. ఇన్ని విధాలుగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఉగాది పండుగను వేడుకగా, ఘనంగా జరుపుకోవటానికి ప్రజలు సంసిద్ధమయ్యారు.

ఒంగోలు (కల్చరల్),మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఈ ఉగాది పండుగను కొందరు 'యుగాది' గా కూడా పిలుస్తారు. ఇది తెలుగువారికి సంవత్సరాది. అంటే ఈ రోజునుంచే తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందన్న మాట. 'ఉగస్య ఆదిః ఉగాది' అని శాస్త్రం చెబుతుంది. అంటే యుగం ప్రారంభమైన మొదటిరోజు కనుక ఈ రోజును 'ఉగాది' అని పేర్కొనటం జరిగింది. ఉత్తరాయణం, దక్షిణాయణం అనే రెండు ఆయనాలతో కూడిన సంవత్సరానికి ప్రారంభం కనుక, 'ఉగ' అంటే జంట అనే అర్థం ఉంది కనుక దీన్ని ఉగాది అని పిలుస్తారని పండితులు చెబుతారు.



ఉగాది వెనుక పురాణ చరిత్ర

వేదాలను హరించిన సోమకుడనే రాక్షసుని మత్స్యావతారంలో శ్రీ మహావిష్ణువు వధించి నాలుగువేదాలను బ్రహ్మదేవునికి అప్పగించిన శుభదినం ఉగాది అని పురాణ ప్రతీతి. ఆ రోజునే అంటే చైత్రశుక్ల పాడ్యమి నాడే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడని చెబుతారు. అదేవిధంగా మహావీరుడైన శాలివాహన చక్రవర్తి చైత్రశుక్ల పాడ్యమినాడే పట్టాభిషిక్తుడైనాడని, అప్పటినుంచే ప్రస్తుతమున్న శాలివాహన శకం ప్రారంభమయిందని చారిత్రక వృత్తాంతం పేర్కొంటుంది. ఉగాది రోజునుంచే తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది కనుక ఇదే తొలిపండుగ. ప్రతి పల్లెలోను ఈ రోజున ఇంటిని రకరకాల ముగ్గులతో తీర్చిదిద్ది, పశువులను శుభ్రంచేసి వాటికి పసుపు, కుంకుమలతో అలంకరించటం పరిపాటి. ఇక ఈ ఉగాది రోజున ప్రత్యేకంగా తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు వంటి ఆరు రుచుల సమ్మేళనంగా వేపపూత, బెల్లం, చెరకు, మామిడి ముక్కలు, అరటిపళ్లు మున్నగు వాటితో చేసే ఉగాది పచ్చడిని మనిషి జీవితంలో ఎదురయ్యే, కష్టసుఖాలను సూచిస్తూ వాటిని సంయమనంతో ఎదుర్కొనాలనే సందేశాన్ని మనకు అందిస్తుంది.

ఇక ప్రభవాది అరవై తెలుగు సంవత్సరాల్లో 39వ సంవత్సరమైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సకల శుభాలకు ఆలవాలమని పంచాంగకర్తలు చెబుతున్నారు. సంఖ్యా శాస్త్రపరంగా చూసినప్పటికీ ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఎంతో బాగుంటుందని వారు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఉగాది పండుగ మొదలు తొమ్మిది రోజులు అంటే శ్రీరామనవమి వరకు వివిధ దేవాలయాలు, గ్రామాలలో నవరాత్రులను నిర్వహిస్తూ వీటిని వసంత నవరాత్రులుగా పిలుస్తారు. వీటికి కూడా ఈ రోజే శ్రీకారం కానుంది.

పలువురి శుభాకాంక్షలు

ఇక నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తదితరులు ఉగాది పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తమ ప్రకటనల్లో ఆకాంక్షించారు.

నేడు జాళ్లపాలెం తిరునాళ్ల

ఐదు విద్యుత్ ప్రభల ఏర్పాటు

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కొండపి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జాళ్లపాలెం వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల ఆదివారం జరగనుంది. అందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా ఇచ్చే కేంద్రాలను భక్తబృందాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఆలయ పరిసరాల్లో వివిధ వర్గాలకు చెందిన సంఘాలు అన్నదానం చేయనున్నాయి. ఒంగోలు, పొదిలి, కందుకూరు డిపోల నుంచి జాళ్లపాలెంనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. తిరునాళ్ల సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఐదు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు.

ఏటా ఉగాది రోజున నిర్వహణ

జాళ్లపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బ్రహ్మయ్య అనే భక్తుడు బ్రహ్మంగారి ఆరాధనలో జీవితాంతం గడిపారు. ఉగాది రోజున అక్కడి మఠంలోనే పరమపదించారు. అప్పటి నుంచి ఆయన వంశీకులు, గ్రామస్థులు ఉగాదికి బ్రహ్మంగారి తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆరోజు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు మఠానికి చేరుకుని స్వామికి పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకుంటారు. మఠం వద్ద ఉన్న ధునిలో కొబ్బరి వేస్తారు. పరిసర గ్రామాలకు చెందిన పశువులు, గొర్రెలకాపరులు తమ జీవాలను మఠం చుట్టూ తిప్పుకొని వెళతారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొండపి సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.





జాళ్లపాలెంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మఠం (ఇన్‌సెట్లో) వీరబ్రహ్మేంద్రస్వామి

3 నుంచి టెన్త్, ఓపెన్ ఇంటర్ మూల్యాంకనం

- హాజరు కాని టీచర్లపై చర్యలు
- డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వచ్చేనెల 3నుంచి ప్రారంభంకానున్న పదవతరగతి పరీక్షల జవాబు పత్రాలు, ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. మూల్యాంకనాన్ని కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. స్థానిక డీఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూలులో ఈ మూల్యాంకనం జరుగుతుందన్నారు. మూల్యాంకన విధులకు హెచ్ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించి వివిధ జిల్లాలనుంచి 1.90 లక్షల జవాబు పత్రాలు వచ్చాయి. ఈ జవాబు పత్రాల మూల్యాంకానికి అవసరానికి మించి 40శాతం మందిని అదనంగా నియమించారు. వేసవి ఎండల దృష్ట్యా 60 ఏళ్ల నిండిన వారికి, వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారికి, బాలింతలు, గర్భిణులకు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. చీఫ్ ఎగ్జామినర్లుగా 150 మందిని, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా 600 మందిని, స్పెషల్ అసిస్టెంట్లుగా 300 మందిని నియమించారు.

తెలుగు, బయాలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు ఇద్దరేసి, హిందీ, ఇంగ్లీషు, గణితం, సోషల్ సబ్జెక్టులకు ఒక్కొక్కరు చొప్పున అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లను, క్యాంపు పరిపాలన వ్యవహారాలను చూసేందుకు ఒక ఉప క్యాంపు అధికారిని నియమించారు. మూల్యాంకన విధులకు నియమితులైన ఉపాధ్యాయులు హాజరు కాకపోతే వారిపైనా, ఎక్కడైనా హెచ్ఎంలు వారిని రిలీవ్ చేయకపోతే సంబంధిత హెచ్ఎంలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఏబీఎంలో ఓపెన్‌ఇంటర్ స్పాట్

స్థానిక సంతపేటలోని ఏబీఎం జూనియర్ కళాశాలలో ఏపీ ఓపెన్‌ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతుందని కిరణ్‌కుమార్ తెలిపారు. వచ్చేనెల 3నుంచి వారం రోజుల పాటు ఈ స్పాట్ జరుగుతుందన్నారు. మూల్యాంకనానికి ఏపీ మోడల్ స్కూలు జూనియర్‌కళాశాలలు, కేజీబీవీలు, హైస్కూలు ప్లస్ జూనియర్ కళాశాలల అధ్యాపకులను నియమించారు. చీఫ్‌లు 25, ఈఏలు 125 మంది, స్క్రూటినైజర్లు 25మందిని నియమించారు. మూల్యాంకానికి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన 15వేల జవాబు పత్రాలువచ్చాయని తెలిపారు. మూల్యాంకనం ఐదు రోజుల్లో ముగుస్తుందని డీఈవో తెలిపారు.

బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజకు చకచకా ఏర్పాట్లు

పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

అధికారులకు పలు సూచనలు

పీసీపల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ భూమిపూజకు గడువు సమీపిస్తున్న కొద్దీ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే దివాకరపల్లి నుంచి ప్లాంట్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. మురుగమ్మి నుంచి ప్లాంట్ వరకు వీఐపీల కోసం ఏర్పాటుచేసిన రోడ్డు నిర్మాణం పూర్తయింది. విద్యుత్‌శాఖ అధికారులు లైన్లు ఏర్పాటుచేసి ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి విద్యుత్ సరఫరా చేశారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి భూమిపూజ జరిగే ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈవెంట్ నిర్వాహకులు బహిరంగ సభ జరిగే ప్రాంగణానికి స్టేజీ నిర్మాణంతో పాటు ప్రజల కోసం జర్మనీ షెడ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. భూమి పూజకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అధికారులను ఆదేశించారు. వీఐపీలకు వాహన పార్కింగ్‌తో పాటు బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలకు వేరుగా వాహన పార్కింగ్‌లు ఏర్పాటుచేయాలని కనిగిరి సీఐ ఖాజావలిని డాక్టర్ ఉగ్ర ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట వెంగళాయపల్లి సర్పంచ్ కరణం తిరుపతయ్య, బత్తిన రాధాకృష్ణ, శ్రీనాథ్, రిలయన్స్ ప్రతినిధి హరినాథ్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ధర్మతేజ ఉన్నారు.



అధికారులతో సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

8,694 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఒంగోలు విద్య, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 44 రైతు సేవా కేంద్రాల ద్వారా 1,286 మంది రైతుల నుంచి 8,694 మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లామేనేజర్ జి. వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఖరీఫ్ పంట కాలం కోసం 178 రైతు సేవాకేంద్రాలను 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అనుసంధానం చేసి ధాన్యం కొనుగోళ్లను చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ పంటకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లను ఆదివారం నాటిని పూర్తిచేస్తామని తెలిపారు. 2024-25 రబీ పంట కాలానికి సంబంధించి ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభిస్తామని వరలక్ష్మి పేర్కొన్నారు.

పుట్టిన రోజు వేడుకలకు వెళ్లివస్తూ..

- కారును ఢీకొన్న మినీ వ్యాన్
- ఇద్దరు మృతి - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో మృతిచెందిన కొట్టె కొండమ్మ



మృతిచెందిన వీరబ్రహ్మం

పీసీపల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నెల్లూరుజిల్లా వరికుంటపాడు వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పీసీపల్లి మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అందిన వివరాల మేరకు.. మండలంలోని భట్టుపల్లికిచెందిన కొట్టె కొండమ్మకు ముగ్గురు కుమార్తెలు. చిన్నకుమార్తె నెల్లూరు జిల్లా కలికివాయి మండలం చిపనాపి గ్రామంలో నివాసం ఉంటుంది. శుక్రవారం చిపనాపిలో ఉన్న కొండమ్మ చిన్నకుమార్తె కూతురి పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలకు కొండమ్మ, పెద్దకుమార్తె పెదయోగమ్మ, రెండవ కుమార్తె చినయోగమ్మ, మనవడు వీరబ్రహ్మం, మరో ఇద్దరితో కలిసి పీసీపల్లి గ్రామానికి చెందిన నవీన్ కారును బాడుగకు తీసుకుని వెళ్లారు. అక్కడ జన్మదిన వేడుకల అనంతరం శనివారం తెల్లవారు జామున భట్టుపల్లి గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వరికుంటపాడు గ్రామంలోకి వచ్చేసరికి విజయవాడ నుంచి కదిరి వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండమ్మ(58) అక్కడికక్కడే మృతిచెందగా, మనవడు వీరబ్రహ్మం(19) పామురులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని చికిత్స కోసం ఒంగోలుకు తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతిచెందడంతో పాటు మరో ముగ్గురు గాయపడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



నుజ్జునుజ్జయిన కారు

మత్స్యశాఖ జేడీగా శ్రీనివాసరావు

ఒంగోలునగరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం చిత్తూరుజిల్లా మత్స్యశాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తూ జేడీగా పదోన్నతిపై జిల్లాకు నియమితులయ్యారు. ఆయన సోమవారం జేడీగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.ఇప్పటివరకు జేడీగా పనిచేసిన చంద్రశేఖరరెడ్డి కొద్ది రోజుల క్రితం కాకినాడకు బదిలీ అయ్యారు.

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

మంత్రి స్వామి ● ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు ● పాల్గొన్న మారిటైం బోర్డు చైర్మన్ సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ ● తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సాహాలు


మద్దిపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎన్


సింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న సత్య


ఒంగోలు కమ్మపాలెంలో..


చెన్నకేశవ లేఅవుట్ పార్కులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి

పొన్నలూరు/మర్రిపూడి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పొన్నలూరు, మర్రిపూడిల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని పతాకాలను ఆవిష్కరించారు. కేక్‌లు కట్ చేశారు. పొన్నలూరులో జరిగిన కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మండవ ప్రసాద్, కర్నాకోటిరెడ్డి గ్రామాల నాయకులు హాజరయ్యారు. మర్రిపూడిలో నిర్వహించిన వేడుకల్లో యర్రమోతు శ్రీనివాసులు, చేరెడ్డి నర్సారెడ్డి, రేగుల వీరనారాయణ, తుళ్లూరి నరసింహారావు, గొంటు హనుమారెడ్డి, సారెడ్డి నర్సింహారెడ్డి, యర్రంరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో..

ఒంగోలు కార్పొరేషన్: ఒంగోలులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. స్వర్గీయ ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, కొఠారి నాగేశ్వరరావు, వైవీ.సుబ్బారావు, తాతా ప్రసాద్, బండారు మదన్, ఆర్ల వెంకటరత్నం, నాళం నరసమ్మ, కుసుమకుమారి, రావుల పద్మజ పాల్గొన్నారు. అలాగే స్థానిక భాగ్యనగర్‌లోని టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, ఎంపీ మాగుంట పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

స్థానిక 37వ డివిజన్‌లోని ఎన్టీఆర్ పార్కులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెన్నుపాటి వరప్రసాద్, కుర్రా భాస్కర్‌రావు, గణపతి మాస్టర్, ఆవుల ప్రసాద్, గోరంట్ల రవికుమార్ పాల్గొన్నారు. చెన్నకేశవస్వామి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 7వ డివిజన్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ధ్వర్త్ పాల్గొన్నారు. 46వ డివిజన్‌లో కార్పొరేటర్ గుట్లపల్లి మస్తానమ్మ నేతృత్వంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల సంఘం ఉపాధ్యక్షులు గుట్లపల్లి సాయిజనార్ధన్, గుట్లపల్లి శ్రీమన్నారాయణ, పోకల వాసు, పిచ్చయ్య పాల్గొన్నారు. 11వ డివిజన్‌లో గంగవరపు సందీప్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మేయర్ గంగాడ సుజాత, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్‌బాషా, బోను దుర్గ, బంగారం, శ్రీనివాసరావు, కెన్నిత్, జి.మోను తదితరులు పాల్గొన్నారు. 27వ డివిజన్‌లో అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, తూము సుబ్బారావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, కొల్లిపల్లి సురేష్ పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలో..

ఒంగోలు(రూరల్): కరవదిలో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో రైతు నాయకుడు పోలవరపు వెంకట్రామయ్య, లింగా ఆంజనేయులు, తొట్టెంపూడి యల్లమంద, మన్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. చేజర్లలో జరిగిన వేడుకల్లో గద్దె వెంకటకృష్ణ, శేషయ్య, మోహనరావు, కనుమూరి సుబ్బారావు, ప్రభుదాస్ పాల్గొన్నారు. ఉలిచి గ్రామంలో చుంచు శింగయ్య, రామాంజనేయులు, నన్నపనేని వెంకటరావు, యర్రా అంజియ్య పాల్గొన్నారు. పాతపాడులో సర్పంచ్ కోదండ రామిరెడ్డి, నాగరాజురెడ్డి, చింతాయిగారిపాలెంలో మాజీ సర్పంచ్ శింగాతో సోమరాజు, ఏడుకొండలు, బాలాజీ, అలాగే వలేటివారిపాలెంలో వలేటి రాంబాబు, నలమోతు ఆంజనేయులు, వలేటి ఆంజనేయులు పాల్గొన్నారు. కొప్పోలు, ఇందిరకాలనీ, పులివెంకటరెడ్డికాలనీల్లో జరిగిన కార్యక్రమాల్లో వడ్లమూడి మునీంద్ర, వీరగంధం శ్రీనివాసరావు, నడిపినేని భాస్కర్, కోనంకి చిరంజీవి పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ కొనియాడారు. మద్దిపాడు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, కడియాల రఘుబాబు, గట్టినేని అయ్యన్న, నారిపెద్ది వరహాలచౌదరి, మండవ గోపీనాథ్, పాటిబండ్ల అజయ్‌బాబు, దుగ్గినేని నరసింహారావు, రావి నరసింహారావు, రెబ్బవరపు ప్రభాకరరావు, శుద్ధపల్లి అనిల్ పాల్గొన్నారు. నందిపాడు, బసవన్నపాలెంలో వేడుకలు జరిగాయి.

కొత్తపట్నంలో..

కొత్తపట్నం: టీడీపీ ఆవిర్భావ దినోత్సవం కొత్తపట్నంలో ఘనంగా నిర్వమించారు. మండల అధ్యక్షులు ద్వారగాపుల శ్రీనివాసరెడ్డి బస్టాండ్ సెంటర్‌లో జెండాను ఆవిష్కరించారు. గేనం సుబ్బారావు కేక్ కట్ చేశారు. అలాగే రంగాయపాలెం, మడనూరు, అల్లూరు, ఈతముక్కల, కె.పల్లెపాలెం గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్రరరావు, బలగాని వెంకటేశ్వరరావు, శింగిరి శ్రీనివాసులు, దాసరి పోలయ్య, ప్రభుప్రకాష్, ఎంపీటీసీ నరసింహారావు పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో..

సంతనూతలపాడు: పేర్నమిట్ట 39వ డివిజన్‌లో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంచారు. జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఆరికట్ల సుమతి, మలినేని శ్రీనివాసరావు, మారెళ్ల శ్రీనివాసరావు, మందాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: టీడీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఒమ్మెవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్ నివాళులర్పించారు. సర్పంచ్ పాలపర్తి బాలకోటి పాల్గొన్నారు. కండ్లగుంటలో గ్రామ అధ్యక్షుడు జి.ప్రభుదాస్‌రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పిట్టు సురేష్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నాగులుప్పలపాడులో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మారెళ్ల వెంకటశేషయ్య, మారెళ్ల కిరణ్, దొనెంపూడి సుబ్బారాయుడు, పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి : టీడీపీ ఆవిర్భావ దినోత్సవం చీమకుర్తిలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, సుబ్బారావు పాల్గొన్నారు. మువ్వావారిపాలెంలో జ రిగిన కార్యక్రమంలో లక్ష్మీనరసయ్య, రవిబాబు, సంగీతరావు పాల్గొన్నారు.

కొండపిలో...

కొండపి: టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొండపిలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గొర్రెపాటి రామయ్య చౌదరి, బత్తుల నారాయణస్వామి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చాగంరెడ్డి నరసారెడ్డి, కొర్రపాటి వసంతరాయుడు పాల్గొన్నారు. కె.ఉప్పలపాడులో పార్టీ పతాకాన్ని సత్య ఆవిష్కరించారు.

జరుగుమల్లిలో..

జరుగుమల్లి : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, పోటు శ్రీనివాసమురళి, ఏలూరి రాంబాబు, నాయకులు కొమ్మాలపాటి కృష్ణ, బత్తిని పూర్ణ పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ : మండలంలోని పది గ్రామాల్లో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కందుకూరు రోడ్డు కూడలిలో నిర్వహించిన వేడుకల్లో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. నాయకులతో కలిసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, గుదే వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ సుభాన్, సైకం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మధుసూదన్‌కు పురస్కారం ప్రదానం

ఒంగోలు(కల్చరల్), మార్చి 29(ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, అధ్యాపకుడు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్‌ను శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి ఆధ్వర్యంలో కుర్రా కోటిసూర్యమ్మ జీవన సాఫల్య పురస్కారంతో ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక కాపు కళ్యాణమండపంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో భాగంగా ఈ పురస్కారాన్ని నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రముఖుల చేతులమీదుగా అందజేసి మధుసూదన్ దంపతులను ఘనంగా సత్కరించారు. తొలుత వేద పండితులు కేశవాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. చందు డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్థ అధ్యక్షుడు కుర్రా ప్రసాద్‌బాబు అధ్యక్షత వలు రంగాల్లో విశేష సేవలందిస్తున్న యు.వి.రత్నం, డాక్టర్ లంకా ప్రసన్నకుమార్ శర్మ, మెడబలిమి సాంబశివ రావు, దన్నారపు మస్తాన్ రావు, సుంకర కళ్యాణి, స్వర్ణ హర్షితలకు ఉగాది విశిష్ట ప్రతిభా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో నాగభైరవ ఆదినారాయణ, తేళ్ల అరుణ, వీరవల్లి రుద్రయ్య, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఈదుపల్లి గురునాథరావు, నారపుశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ లబ్ధిదారులకు చెక్కు అందజేత

సంతనూతలపాడు, మార్చి29(ఆంధ్రజ్యోతి): పీఎం అజయ్ పథకం కింద స్వయంసహాయక సంఘాల్లోని ఎస్సీ లబ్ధిదారులకు మంజూరైన రూ.22.50లక్షల చెక్కును శనివారం ఒంగోలులో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ అందజేశారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 14 డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏరియాకో-ఆర్డినేటర్ ఎం.విజయమ్మ, ఏపీఎంలు కె.సుబ్బారావు, బి.నరేంద్రకుమార్, రాజ్యలక్ష్మి, బాబూరావు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు..

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి స్థానిక రామనగర్‌లోని తన అందజేశారు. ఈ సందర్భంగా రూ.41లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.

అవీ..ఇవీ

ఆటోను ఢీకొన్న కారు

● ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు
● జాతీయ రహదారిపై దరిమడుగు వద్ద ఘటన


ప్రమాదానికి గురైన ఆటో

మార్కాపురం రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి). ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప, మరొకరి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం జాతీయ రహదారి వెంబడి దరిమడుగు గ్రామం ఎస్సీ కాలనీ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం, పెద్దారవీడు మండలం వైడి పాడు నుండి మార్కాపురం పట్టణానికి ఆటోలో ముగ్గురు కుంటుంబ సభ్యులు వస్తున్నారు. అదేసమయంతో మార్కాపురం నుంచి యర్రగొండపాలెం వైపు కారు వెళుతోంది. మండలంలోని దరిమడుగు గ్రామం ఎస్సీ కాలనీ వద్ద జాతీయ రహదారిపై ఆటోను ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నక్క అనే మహిళకు స్వల్ప గాయమైంది. ఆటో నడుపుతున్న ఇమ్మానియేలుకు కంటి వద్ద గాయమైంది. ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దారవీడు మండలం వైడిపాడు కు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి.యోగేంద్ర కాలికి తీవ్రగాయమైంది. క్షతగాత్రులను వైద్యంనిమిత్తం స్థానిక సర్వజన వైద్యశాలకు తరలించారు. కాలికి తీవ్ర గాయాలైన పి.యోగేంద్రను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు. రూరల్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


గాయపడ్డ యోగేంద్ర

జూదరుల అరెస్టు

పెద్దదోర్నాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కటకానిపల్లె గ్రామంలో పేకాట శిబిరాలపై పోలీసులు శనివారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో శివారు పొలాల్లో పేకాట ఆడుతుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.9700లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

తర్లుపాడు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని తుమ్మలచెరువులో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా శ్రీశైలానికి చెందిన పఠాన్ మదార్‌వలి(39)కి తుమ్మలచెరువు గ్రామానికి చెందిన మహిళతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరి ఇరువురి మధ్య కుటుంబ కలహాలతో ఐదేళ్లగా సదరు మహిళ పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో మదార్‌వలి తరచుగా తుమ్మలచెరువు వచ్చి భార్యతో ఘర్షణ పడుతున్నాడు. ఇటీవల 10 రోజుల నుంచి తుమ్మలచెరువు గ్రామంలో పూటుగా మద్యంతాగి భార్యతో గొడవపడ్డారు. ఈ క్రమంలో గ్రామ శివారులో పురుగు మందు తాగి స్పృహ కోల్పాయాడు. గమనించిన స్థానికులు మార్కాపురంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నాడు. విషయం తెలుసుకున్న తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.

రీసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం

బేస్తవారపేట,మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రీసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ జితేంద్ర అన్నారు. శనివారం పూసలపాడు పంచాయతీలోని ఓందుట్ల గ్రామంలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిసర్వేకు ప్రతి రైతు సిబ్బందికి సహకరించి సమస్యను పరిష్కరించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన న్యాయాధికారి


జైలును తనిఖీ చేస్తున్న న్యాయాధికారి భారతి

గిద్దలూరు టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్‌జైలును జిల్లా న్యాయాధికారి ఎ. భారతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విచారణలో ఉన్న ఖైదీల రూములను, అందులోని సదుపాయాలను పరిశీలించారు. ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. వారిపై ఉన్న కేసుల వివరాలను తెలుసుకుని ప్రతి ఒక్కరూ విలువలను కాపాడుకోవాలన్నారు. కేసుల నుండి బయటకు వచ్చిన వారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. న్యాయవాదులను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేనివారికి ఉచితంగా న్యాయవాది న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చు న్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.హేమలత, స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎ.ఓంకార్, సబ్‌జైలు సూపరింటెండెంట్ యు.లింగారెడ్డి, న్యాయవాది పిచ్చయ్య, రైడర్‌బాబు, పారాలీగల్ వలంటీర్ అద్దంకి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

ప్రమాదాలను నిలువరించాలని వినతి

కంభం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కంభం-బేస్తవారపేట వెళ్లే జాతీయ రహదారిలో యూటర్న్ దగ్గర నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని షెడ్యూలు కులాల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావు కోరారు. శనివారం ఉదయం ఎన్‌హెచ్ పీడీ జగదీష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. నేషనల్ హైవేపై యుటర్న్ నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని, ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. స్పందించిన పీడీ రెండు నెలలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

మహిళలకు చెక్కుల పంపిణీ

ఎర్రగొండపాలెం, మార్చి29 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి అజయ్ ఉన్నతి యోజన ద్వారా మంజూరు అయినా నిధులను వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పంపిణీ చేశారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారంతో 11 మంది ఎస్సీ లబ్దిదారులకు రూ.19 లక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీడీ దర్శనం, ఏపీఎం శ్రీనివారావు, టీడీపీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, నాయకులు వేగినాటి శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

● మార్కాపురంలో భారీ ర్యాలీ

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాలపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మార్కాపురం డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్, క్రైస్తవుల ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్‌వీకేపీ కళాశాల రోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి నుంచి పట్టణ వీధుల మీదగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కోర్టుకూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. పాస్టర్లు మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాలపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. పాస్టర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు నందిగం ఫ్రాంక్లిన్, పాస్టర్లు కులుకూరి ఆంధ్రూస్, మంచా ఏలియా, అమృతతేజ్, నిరీక్షణ, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




మార్కాపురంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు, టీడీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు, వై.పాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు

ఘనంగా టీడీపీ ఆవిర్భావదినోత్సవం

ఉత్సాహంగా పాల్గొన్న టీడీపీ శ్రేణులు

మార్కాపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీడీపీ 43వ ఆవిర్భావదినోత్సవాన్ని మార్కాపురం పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దోర్నాల బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలను నాయకులు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఎన్‌టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. నేటికీ ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారన్నారు. పేదలకు కనీస అవసరాలు తీర్చడానికి టీడీపీ ఏర్పడిందన్నారు. పార్టీ ఏర్పడిన తొమ్మిదినెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ టీడీపీ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల తండ్రి నారాయణరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి, కనిగిరి బాలవెంకటరమణ, కొప్పుల శ్రీనివాసులు, దూదేకుల మస్తానయ్య, పఠాన్ హుసేన్ ఖాన్, మయూరి ఖాశిం, వలి, గాయం నారాయణరెడ్డి, గుంటక వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని దేవరాజు గట్టులోని టీడీపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులరెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గొట్టం రామనారాయణరెడ్డి, తంగిరాలపల్లిలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల అబ్రహం, సుంకేసులలో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, గుండంచర్లలో సుబ్బరామి రెడ్డిలు గొట్టం వెంకటరెడ్డి, వెన్నా వెంకట సుబ్బారెడ్డి, గుమ్మా గంగరాజు, ఆనకాళ్ల శ్రీనివాసరెడ్డి, జడ్డా రవి తదితరులు పాల్గొన్నారు.


పొదిలిలో నివాళి అర్పిస్తున్న భాస్కర్

పొదిలి : తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశదిశల నిలబెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ అన్నారు. శనివారం టీడీపీ 43వ టీడీపీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా స్థానిక పెద్దబస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు పలు సంక్షేమ పథకాలను అమలుచేసిన పార్టీ టీడీపీనే అన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు ఆధ్వర్యంలో కాటూరివారిపాలెం గ్రామంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒగ్గు వెంకటరామయ్య, రసూల్, కాటూరి శ్రీనివాసులు, మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు, సామంతపూడి నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, నరేష్, రాజ పాల్గొన్నారు.

గిద్దలూరుటౌన్ : బడుగు, బలహీన వర్గాల కోసం నాడు టీడీపీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోకొరెడ్డి అన్నారు. ఆ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని అన్నా క్యాంటీన్ సమీపంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే అశోకొరెడ్డి ఆవిర్భవించి మాట్లాడారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సదుద్దేశ్యంతో సేవచేయడం అన్నారు. బడుగు బలహీన వర్గాలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలని వారికి పార్టీలో పదవులు ఇస్తున్నారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతే లక్ష్యంగా బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కూడా బీసీలకు కేటాయించడం అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్‌యాదవ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ షానేషావలి, మార్తాల సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు గడ్డం భాస్కర్‌రెడ్డి, బోనబోయిన చంద్రశేఖర్‌యాదవ్, కోఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్, టీడీపీ నాయకులు బైలడుగు బాలయ్యయాదవ్, దప్పిలి కాశిరెడ్డి, పసుపుల శ్రీనివాసులు, బిల్లా రమేష్ తదితరులు ఉన్నారు.

మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఆపార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బోదనబోయిన గోపాల కృష్ణ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నారు. కంచుపల్లె గ్రామంలో టీడీపీ నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు.

బేస్తవారపేట : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బేస్తవారపేటలో శనివారం మెయిన్ రోడ్డులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకొరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పూప్పూరు రాము, బి.ప్రేమానంద్, సైదులు, దూదెకుల హుస్సేన్, మాణ్యేలు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కంభం : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ జెండా ఆవిష్కరించి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు ఎన్‌టీఆర్ రూ.2లకే కిలో బియ్యం అందించారన్నారు. ఎల్.కోటలో ఎన్‌టీఆర్ విగ్రహానికి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. కంభం అర్బన్ కాలనీలో నూరుల్లాఖాద్రి, జేడీ.బాబు, చిన్నకంభంలో మాధవ్, తురిమెళ్లలో మాజీసర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, పలుచోట్ల టీడీపీ జెండాలను ఎగురవేశారు.

అర్థవీడు (కంభం) : అర్థవీడు మండలంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు, పురుషోత్తంరెడ్డి, లాకా రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేక్రమంలో మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో దొడ్డా శేషాద్రి, హసనాబాద్ గ్రామంలో ఈదర మల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నటరాజ్ కూడలిలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, షేక్ సమ్మద్ బాష, చంటి, చల్లా వెంకటేశ్వర్లు, కె సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ ఎలకపాటి చంచయ్య, దేవయ్య, చెన్నారెడ్డి, బాష, మౌలాలి, రఫీ, ఖాన్ పాల్గొన్నారు.

పేదలకోసం ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

ఎర్రగొండపాలెం : టీడీపీ పేదల కోసం ఆవిర్భవించిన పార్టీ అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎర్రగొండపాలెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎర్రగొండపాలెం ప్రధాన కూడలిలోని దివంగత ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పోలీసుస్టేషన్ ఎదుట ఉన్న శ్రీకృష్ణుడు వేషధారణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రమానికి పూలమాలలు వేశారు. టీడీపీ కార్యాలయం ఆవరణలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి పదవులు దక్కేలా చూశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు వేగినాటి శ్రీను, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోట మహేష్, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, టీవీ.సుబ్బారెడ్డి, అచ్యుతరావు, అనుమాల శెట్టి సుబ్బారావు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఎర్రగొండపాలెం : పేదలకోసం టీడీపీని దివంగత నందమూరి తారక రామారావు స్థాపించారని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర అన్నారు. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఎర్రగండపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, మండల మాజీ అధ్యక్షులు షేక్ జిలానీ, వడ్లమూడి లింగయ్య, పూట్ల సీతారామయ్య, పి రమణారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తర్లుపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తర్లుపాడులో జరిగిన కార్యక్రమంలో యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపురెడ్డి పాల్గొన్నారు. తర్లుపాడు, కలుజ్వలపాడు, చెన్నారెడ్డిపల్లె, పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కంచెర్ల కాశయ్య, గుర్రపుసాల నరసింహులు, కాశంగి శ్రీనివాసులు, వీర్ల వెంకటయ్య, ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, మేకల అచ్చిరెడ్డి, రామిరెడ్డి, కాశిం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన పుల్లలచెరువులో టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని కొత్తూరులో టీడీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామాల్లో జెండాలను టీడీపీ కార్యకర్తలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, కే.కుమార్, గజ్వేల్లి బాస్కర్, మేడికొండ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.


వేములకోటలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

మార్కాపురం రూరల్ : మండలంలోని వేములకోట గ్రామంలో టీడీపీ ఆవిర్భావదినోత్సవాన్ని పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను నియోజకవర్గ టీడీపీ యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి రామాం జులరెడ్డి గ్రామ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : టీడీపీ 43వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను త్రిపురాంతకం మండలం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోటకట్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముడివేములలో పార్టీ అధ్యక్షుడు వలరాజు, చలమయ్య ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిట్టపాలెం, చెర్లోపల్లి, అన్నసముద్రం గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జెండాలను ఆవిష్కరించారు. పలు గ్రామాలలో ఎన్టీఆర్ చిత్ర పటాలకు పూలమాలాలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు మిఠాయిలు పంచి పెట్టారు.




కంభంలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు. వై.పాలెంలో పాల్గొన్న మన్నే రవీంద్ర, పుల్లలచెరువులో నివాళి అర్పిస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో ఉగాది సంబరాలు

మార్కాపురంరూరల్, మార్చి29 (ఆంధ్రజ్యోతి). మండలంలోని జమ్మనపల్లి గ్రామం వద్ద వెలసిన ముద్దసానమ్మ ఆలయంలో ముందస్తుగా ఉగాది పూజలను శనివారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు తయారుచేసి మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాయకర్పూరం కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహిళలతో కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోడిచెర్లలో నేడు ఉగాది వేడుకలు

మార్కాపురం రూరల్ : మండలంలోని బొడిచెర్ల గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 8 గంటలకు గ్రామంలో వీరాజనేయస్వామి ఆలయం వద్ద మార్కాపురం పట్టణానికి చెందిన ఆమలక లక్ష్మీనారాయణ స్వామి దేవస్థాన బృందంతో కోలాట నృత్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఎడ్ల బలప్రదర్శన పోటీలు

శ్రీరామ నవ మి సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఏప్రిల్ 6న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బృందం తెలిపింది. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.45000, రెండవ బహుమతిగా రూ.35 వేలు, మొత్తం ఐదు బహుతులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఎడ్ల యజమానులు 9849179311, 9966302127 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వైభవంగా గాయత్రి యజ్ఞం

గిద్దలూరు : పట్టణంలోని గాయత్రిమాత దేవాలయంలో అమావాస్యను పురష్కరించుకుని శనివారం గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున హాజరై సామూహికంగా గాయత్రి మహాయజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు.


జమ్మనపల్లి వద్ద వెలసిన ముద్దసానమ్మ అమ్మవారు

ముందస్తు ఉగాది సంబరాలు

గిద్దలూరు : గిద్దలూరులో ఉగాది పర్వదినం సందర్భంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సూరె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వాసవీ కల్యాణ మండపం ఆవరణలో ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు, చిన్నారులకు ముగ్గుల పోటీలు, పలు ఆటల పోటీలను ఏర్పాటు చేసి విజేతలైన వారికి దాతలతో బహుమతులు అందజేశారు. అలాగే పట్టణంలోని గర్రెవారివీధిలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి రూ.1500, రూ.1000, రూ.500 నగదు బహుమతులను అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. కోలాటప్రదర్శన ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి ఉగాది సంబరాలను గర్రెవారివీధి ప్రజలు ఉమ్మడిగా జరుపుకున్నారు. కృష్ణవేణి పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో చేసిన ప్రదర్శనలు అలరించాయి.



బోనాలు సమర్పించేందుకు వెళుతున్న భక్తులు, పూజలు చేస్తున్న మహిళలు

తూతూమంత్రంగా గ్రామసభలు


వాగ్వాదం చేస్తున్న ప్రజలు

తర్లుపాడు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో 2023-24లో జరిగిన ఉపాధిహామీ పనులపై శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా గ్రామసభలు నిర్వహించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకంగా సామాజిక తనిఖీలు నిర్వహించాల్సిన సిబ్బంది చేసిన పనులపై తూతూమంత్రంగా సభలు నిర్వహించడాన్ని తప్పుబడుతున్నారు. గతంలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు వైసీపీకి చెందిన కార్యకర్తలు కావటంతో భారీస్థాయిలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయి. ఈ అవకతవకలు బయటకి రాకుండా ఫీల్డ్, అసిస్టెంట్‌లు కుమ్మక్కైనట్లు సమాచారం. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో తనిఖీలపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామసభలు ప్రజలకు తెలియకుండా కనీసం మండలస్థాయి అధికారులు రాకుండా నిర్వహిస్తుండడం గమనార్హం. తర్లుపాడులో శనివారం సాయంత్రం జరిగిన సభకు మండల స్థాయి అధికారి ఎంఈవో డి.సుజాత రావాల్సి ఉండగా ఆమె గ్రామసభకు హాజరు కాలేదు. దీంతో టీడీపీ నాయకులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు నిష్పక్షపాతంగా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ మేరకు జిల్లా అధికారులు కూడా పర్యవేక్షించాలని కోరుతున్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకోవాలి



గ్రాడ్యుయేషన్‌డేలో చిన్నారులు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఏర్పరుచుకుని చదవాలని ఎంఈవో శార్వాణి అన్నారు. స్థానిక రాక్‌వెల్ స్కూల్‌లో పీపీ2 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. పిల్లలకు వినూత్నమైన చర్యల ఆధారిత బోధన ఎంతో ఉపయోగకరం అన్నారు. విద్యార్థులు సృజనాత్మకత, అకడమిక్ నైపుణ్యాలు, ప్రాజెక్టులు ప్రదర్శించారు. నృత్యాలు, పాటలు, స్కిట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

టీడీపీతోనే బీసీలకు రాజకీయ గుర్తింపు

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీడీపీలోనే బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ గుర్తింపు వచ్చిందని ఆపార్టీ పామూరు, సీఎస్‌పురం మండలాల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బి.వెంగయ్య అన్నారు. శనివారం పామూరు మండలం కంభాలదిన్నె, బొట్లగూడూరు, నుచ్చుపొద, పడమటకట్టకిందపల్లి, నర్రమారెళ్ల, సీఎస్‌పురం మండలం సీఎస్‌పురం, కోవిలంపాడు, డీజీపేట, వి బైలు తదితర గ్రామాల్లో టీడీపీ జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, అడుసుమల్లి నరసింహులు, చుంచు కొండయ్య, సర్పంచ్ వైబాల, గోళ్ల బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సీపీఎం నాయకుడు కె.మాల్యాద్రి డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. గత వైసీసీపీ ప్రభుత్వంలో ఊరికి దూరంగా ఇచ్చిన స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అంజేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ఖాదర్‌బాషా, సీహెచ్ వెంకటేశ్వర్లు, వై.వీరనారాయణ, కె.శంకర్, షేక్ అల్లాభక్ష్, పి. శ్రీనివాసులు, ఎస్.పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవిత చరిత్రపై టాలెంట్ టెస్ట్

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మాలల సంక్షేమ సంఘం నాయకులు కోలనీడి బాలు, అక్కిదాసరి సత్యనారాయణ, రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో 8, 9 తరగతి విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్రపై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.రామస్వామి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.సజన, జె.గోవిందయ్య, కె.రవీంద్రనాథ్, టి.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. విజేతలకు ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి రోజు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.

వైద్యశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వైద్యశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు భాగస్వాములై పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర సూచించారు. స్థానిక సీహెచ్‌సీ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.సాంబయ్య, షేక్ ముబినామౌలాలిలను శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో అభినందించారు. తమను డైరెక్టర్లుగా నియమించినందుకు డాక్టర్ ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపారు.

సెయింట్ మార్క్స్‌లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక సెయింట్ మార్క్స్ హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా ఉగాది, రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. విద్యార్థులకు పండుగల విశిష్టతను ప్రిన్సిపాల్ వివరించారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

తాళ్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని జీసీడీవో కె.హేమలత అన్నారు. శనివారం ఆమె విద్యాలయాన్ని సందర్శించారు. వంటశాలను, భోజనం తయారీని పరిశీలించారు. భోజనం సక్రమంగా ఉంటున్నదా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కేజీబీవీ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాడిబండ్ల సుజిత, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో శాంతియుత ర్యాలీ

దొనకొండ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ దొనకొండలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. దొనకొండ ఏబీఎం చర్చి పాస్టర్ రెవరండ్ డి.ప్రభుదాస్, సీఎస్‌ఐ చర్చి ప్రతినిధి బీజే జయరాజ్, కల్వరి చర్చి పాస్టర్ రెవరండ్ ధానియేలు, బెరాకా చర్చి పాస్టర్ యూదా, లూతరన్, తదితరులు పురవీధుల్లో నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

నేడు కురిచేడులో పంచాంగ శ్రవణం

కురిచేడు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో ఆదివారం సాయంత్రం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త స్వయంపాకుల ఎలమందలి కోటేశ్వరశర్మ గారిచే విశ్వవసునామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కనిగిరి అభివృద్ధికి కృషి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి


పామూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం హయాంలో కనిగిరిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం టీడీపీ 43వ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా స్థానిక కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ అని అన్నారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి యువ నాయకుడు నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మన ప్రాంతానికి రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌ను మంజూరు చేయించారని, అందుకు మనందరం రుణపడి ఉండాలన్నారు. వలసలు నివారించాడానికి మన ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు. ట్రిపుల్‌ఐటీ, నిమ్జ్ లాంటి ప్రాజెక్టులు సకాలంలో వస్తే ఈ ప్రాంతంలో కరువును శాశ్వతంగా నివారించవచ్చునన్నారు. ఏప్రిల్ 2న జరగనున్న బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, చుంచు కొండయ్య, సయ్యద్ అమీర్‌బాబు, షేక్ ఖాజారహంతల్లా, డీవీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీఎస్‌పురం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ ఉగ్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీపల్లి మండలం దివాకరంపల్లె గ్రామంలో బుధవారం జరిగే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బి.వెంగయ్య, ఎస్‌సీ మాల కొండయ్య, రజ్జబ్ బాషా, పాములపాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బయోగ్యాస్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి

వెలిగండ్ల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అన్నారు. శనివారం వెలిగండ్లలో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినో త్సవ వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2న జరిగే బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, ఇంద్ర భూపాల్ రెడ్డి, గొనా ప్రతాప్, గవదకట్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఎన్టీఆర్‌కు నివాళి

పీసీపల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ బుధవారం జరిగే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆరోజు ఉదయం 8గంటలకల్లా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, గడ్డం బాలసుబ్బయ్య, కరణం తిరుపతయ్య, పల్లా మల్లికార్జున్, ముప్పూరి మాల్యాద్రి, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శిలో ఎన్టీఆర్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పాపారావు తదితరులు

దర్శి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. వాడవాడలా టీడీపీ జెండాలను ఆవిష్కరించారు. దర్శి పట్టణంలోని పలు ప్రాంతాలు, గ్రామాల్లో టీడీపీ జెండాలను ఆమె ఎగురవేశారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో ఎన్టీఆర్, దివంగత మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పసుపుసైన్యం టీడీపీకి కొండంత బలమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే ఎన్టీ రామారావు టీడీపీని స్థాపించారన్నారు. ఆయన ఆశయాలను సీఎం చంద్రబాబు కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారన్నారు.

దర్శి పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్‌ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు ఎన్నో పథకాలు అమలు చేస్తూ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్‌చైర్మన్ జి.స్టీవెన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, గొర్రె సుబ్బారెడ్డి, దారం సుబ్బారావు, పుల్లచెరువు చిన్నా, నారపుశెట్టి మధు, శోభారాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

దొనకొండ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం దొనకొండలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, పులిమి రమణాయాదవ్, వీరపనేని వెంకన్నచౌదరి, వల్లపునేని వెంకటస్వామి, మోడి వెంకటేశ్వర్లు, కామేపల్లి చెంచయ్య, వడ్లమూడి చెన్నయ్య, కొత్తం రఘునాథరెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, సింగమనేని హనుమంతు, దగ్గెంపూడి చెంచయ్య, విప్పర్ల శేషు, మన్నెం గాలయ్య, వల్లపునేని ఆదినారాయణ, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, కొమ్మతోటి సుబ్బారావు, నిమ్మకాయల సుబ్బారెడ్డి, పెమ్మసాని లక్ష్మీనారాయణ, కుందుర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకన్నచౌదరి ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ప్రారంభించారు.

మండలంలోని ఆరవల్లిపాడు, ఇండ్లచెరువు, వెంకటాపురం, కొచ్చెర్లకోట, రామాపురం, లక్ష్మీపురం, భూమనపల్లి, దొనకొండ వీవీపురం, చందవరం తదితర గ్రామాల్లోనూ టీడీపీ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

దొనకొండలోని ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వద్ద శృంగారపు నాగసుబ్బారెడ్డి, పోతిపోగు చెన్నయ్యలు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, రైల్వేస్టేషన్ ఆవరణలో వీరపనేని వెంకన్నచౌదరి, కామేపల్లి చెంచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ప్రారంభించారు.

టీడీపీ ఆవిర్భావంతోనే పేదల జీవితాల్లో వెలుగు


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం టీడీపీ జెండాను ఆయన ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు అనునిత్యం సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి నేటి తరాలకు పార్టీపై ఉండాల్సిన నిబద్ధతను చాటుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బేరి పుల్లారెడ్డి వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి), రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, నజిముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, హనుమంతునిపాడు మండలంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్) ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి తిరుపతిరెడ్డి పూలమాలలు వేసి ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బుధవారం బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చీకటివెంకటసుబ్బయ్య, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, కుందురు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఆపన్నులకు అండగా సీఎం సహాయనిధి

కనిగిరి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఆపన్నులకు అండగా సీఎం సహాయ నిధి నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం 115 మందికి రూ.99.80 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమ స్యలు తలెత్తి ఖర్చుతో కూడిన వైద్యం అవసరమైతే ఆపేద కుటుంబం ఎంత చింతనతో, ఆందోళనతో ఉంటుందో తనకు తెలుసన్నారు. అలాంటి ఇబ్బందులు ఉండకూడదనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులు అందజేస్తున్నట్టు చెప్పారు. గత 7నెలల కాలంలో కనిగిరి నియోజకవర్గంలో 222 మందికి రూ.2.29 కోట్లు సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందించినట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, లోకేష్ అం దిస్తున్న సహకారం మరవలేనిదన్నారు. కార్యక్రమంలో సీఎం సహాయనిధి లబ్ధిదారులు, టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విధానంలో అసంబద్ధమైన సవరణలు

» కేంద్ర ప్రభుత్వతీరు దుర్మార్గం

» యూటీఎఫ్ నేత మీగడ వెంకటేశ్వరరెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న యూటీఎఫ్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి

కనిగిరి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ (రిటైర్మెంట్) తేది ఆధారంగా పెన్షనర్లను విభజించి పీఆర్సీ వర్తింపు అమలు చేయాలన్న కేంద్రం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు యూటీఎఫ్ సీనియర్ నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ విధానంలో అసంబద్ధమైన సవరణలు చేసి పెన్షనర్లను ఆర్థికంగా దెబ్బతీయాలని చూడటం దుర్మార్గమన్నారు. కేంద్రం ప్రతిపాదించిన ప్రకారం ఎప్పటినుంచి పీఆర్‌సీ కమిషన్ అమలుచేస్తుందని చెబుతుందో అప్పడినుంచి రిటైర్ అయ్యే ఉద్యోగులకు (పెన్షనర్) మాత్రం కొత్త పీఆర్‌సీ వర్తిస్తుందన్నారు. ముందు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పే రివిజన్ వర్తించకుండా ఉంటుందన్నారు. జనవరి 1, 2026న పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పీఆర్‌సీ వర్తిస్తుందని కేంద్రం ప్రకటిస్తే ఆతర్వాత రిటైర్మెంట్ అయిన వారికే కొత్త పీఆర్‌సీ స్కేల్ వర్తిస్తుందని చెప్పారు. గతంలో రిటైర్ అయిన పాత పెన్షనర్‌లకు కొత్త పీఆర్‌సీ వర్తించదన్నారు. పెరిగిన పాత పెన్షన్‌నే తీసుకోవాల్సి వస్తుందన్నారు. కేంద్రం పెన్షనర్‌లను రెండు గ్రూపులకుగా విభజించటం అన్యాయన్నారు. ఇదే విధానాన్ని రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ చట్టం కేంద్రం ఉభయ సభల్లో ఆమోదం పొందిందన్న వార్తలు అలజడిని రేపుతున్నాయన్నారు. దీన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ తీవ్రంగా ఖండించాలని కోరారు. సమావేశంలో యూటీఎఫ్ నాయకులు వి.మాలకొండారెడ్డి, కృష్ణమూర్తి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్‌లు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ ఇంటి పన్ను చెల్లించవచ్చు!

» మున్సిపల్ కమిషనర్ జోసఫ్ దానియేలు


జోసఫ్ దానియేలు

కనిగిరి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సెలవు రోజుల్లోనూ ఇంటి పన్నులు చెల్లించే వెసులుబాటు కల్పించినట్టు మున్సిపల్ కమిషనర్ జోసఫ్ దానియేలు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి, స్థల పన్నులు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లించినట్లయితే వడ్డీలో 50శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు.

ఈనెల 31వ తేదీ వరకు ఈ అవకాశం ఉందన్నారు. 30న ఉగాది, 31న రంజాన్ పండుగ ఉన్నప్పటికి పట్టణ ప్రజల సౌకర్యార్థం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా పన్నులు చెల్లింపు కౌంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని గృహయజమానులు సద్వినియోగం చేసుకుని కనిగిరి మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జోసఫ్ దానియేలు కోరారు.


దర్శి సబ్ జైల్లో ఖైదీల భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయాధికారి ఏ.భారతి, తదితరులు

ఖైదీలు మంచి ప్రవర్తనతో శిక్షా కాలాన్ని తగ్గించుకోవచ్చు

దర్శి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలిగితే శిక్షా కాలం తగ్గించుకునే అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ జిల్లా న్యాయాధికారి ఏ.భారతి అన్నారు. శనివారం దర్శి సబ్ జైలును ఆమె తనిఖీ చేశారు. ఖైదీలకు పెట్టే భోజనం, వసతులను పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ అనేకమంది క్షణికావేశంలో చేసిన తప్పులతో జైలు పాలవుతున్నారన్నారు. జైల్లో ఉన్నప్పుడు మంచి ప్రవర్తనతో తమ ఆలోచనలు మార్చుకొని బయటకు వెళ్లిన తర్వాత ప్రశాంత జీవనం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కె.హేమలత, దర్శి సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.శివశంకర్‌రెడ్డి, జూనియర్ సివిల్ న్యాయాధికారి కె.నిఖిత, సబ్ జైలు సూపరింటెండెంట్ వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

పామూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని బొట్లగూడూరు సెక్టార్ సమావేశం శనివారం కొత్తపాలెం గ్రామంలో సూపర్‌వైజర్ జి.పద్మ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. అనంతరం మండలంలోని కంభాలదిన్నె గ్రామ సచివాలయాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీ- 4 సర్వేని సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాంప్రసాద్, టీడీపీ నాయకులు గద్దె గంగయ్యచౌదరి, ఏలూరి నరసింహారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సూచించారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. దర్శి పట్టణంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పన్ను వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బకాయిలను వేగవంతంగా వసూళ్లు చేయాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వై.మహేశ్వరరావు, వైస్‌చైర్మన్ తలారి కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఆరుగురికి తీవ్రగాయాలు


బోల్తా పడిన ఆటో

ముండ్లమూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శింగన్నపాలెం వద్ద శనివారం మధ్యాహ్నం ఆటో బోల్తాపడి ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తాళ్లూరు మండలం లక్కవరం ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు ముండ్లమూరు మండలం నాయుడుపాలెం గ్రామంలో మిరప కోతలకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఈక్రమంలో శింగన్నపాలెం గ్రామ సమీపంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు గంధం వక్కిమ్మ, గర్నిపూడి వెంకటరమణ, కందుల గుణమ్మ, ఆటో డ్రైవర్ కోండ్రు శ్రీను, ద్విచక్రవాహన చోదకుడు మార్తల భాస్కరరెడ్డి, గర్నిపూడి జ్యోతి, విజయమ్మ, కోట అక్కమ్మ, గర్నిపూడి ఎస్తేరమ్మ, రావినూతల దేవమ్మ, రావినూతల బాలమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. స్వల్పగాయాలైనవారు తూర్పు గంగవరంలోని ఓప్రయివేట్ వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ద్విచక్ర వాహన చోదకుడు దర్శి మండలం పాపిరెడ్డిపాలెంకు చెందిన మార్తల భాస్కరరెడ్డిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ నాగరాజు పరిశీలించారు.

పేదలకు అండగా టీడీపీ

తాళ్లూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాలు, ముస్లిం, మైనారిటీలకు అండగా టీడీపీ నిలిచి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జండాను డాక్టర్ లక్ష్మి ఆవిష్కరించి మాట్లాడారు. తాను దర్శి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి వారి అభ్యున్నతికి పాటు పడుతున్నానని తెలిపారు. ఈసందర్భంగా భారీ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, డాక్టర్ లలిత్‌సాగర్, శాగం కొండారెడ్డి, గొల్లపూడి వేణుబాబు, మేడగం వెంకటేశ్వరెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ కార్డులను అందజేశారు.

కురిచేడు: టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం కురిచేడు పట్టణంలో ఘనంగా నిర్వమించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిడతల నెమలయ్య, కాట్రాజు నాగరాజు, డాక్టర్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: స్వర్గీయ ఎన్టీ రామారావు పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించి వారి కళ్లలో ఆనందం నింపారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని శంకరాపురం నుంచి ముండ్లమూరు వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తూ పార్టీని ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు. వేంపాడు, చింతలపాడి తదితర గ్రామాల్లో టీడీపీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మందలపు వెంకటరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, కంచుమాటి శ్రీనివాసరావు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.





రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.25
(ఆదివారం సాయంత్రం)



పీ-4 పండుగకు పేదలే అతిథులు

- జిల్లా నుంచి 300 మంది హాజరుకు ఏర్పాట్లు
- వెలగపూడిలో నేడు ఉగాది వేడుకలకు భారీగా ఏర్పాట్లు
- ప్రభుత్వ వెబ్‌సైట్‌లో రిజిష్టర్ చేసుకున్న వారికి అవకాశం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వా మ్యంతో అమలు చేయనున్న పీ-4 కార్యక్రమ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి 300 మందిని ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉగాది సంబరాల్లో భాగంగా రాజధానిలోని వెల గపూడి సచివాలయ సమీపంలో భారీగా ఏర్పా ట్లు చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఉగాది వేడుకల్లో పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. పేదలే అతిథులుగా ఈ కార్యక్రమాన్ని భారీగా నిర్వ హించేందుకు అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఒక్కో నియోజకవర్గం నుంచి 50 మంది పేదలను కుటుంబానికి ఒక్కరి చొప్పున ఎంపిక చేశారు. వారి తరలింపునకు కావాల్సిన ఏర్పాట్లను డీఆర్‌డీఏ విభాగం చూస్తోంది. ప్రతి నియోజక వర్గాని కి ఒక బస్సును ఈ కార్యక్రమం కోసం కేటా యించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆయా నియోజకవర్గ కేంద్రాల నుంచి బస్సులు బయల్దేరేలా ఏర్పాట్లు చేశారు. పీ-4లో భాగంగా ప్ర భుత్వం ఇప్పటికే క్యూ ఆర్‌కోడ్ ద్వారా పేదలు రిజిస్ట్రే షన్ చేసుకునే అవకాశం కల్పించింది. దీనిని మండ ల స్థాయిలోని ఎంపీడీవోలు పర్యవేక్షిస్తున్నారు. అలా రిజిష్టర్ చేసుకున్న పేదల నుంచే జిల్లాలో 300 మం దిని అధికారుల సీఎం కార్యక్రమానికి ఎంపిక చేశారు.

సాయంత్రం 5 నుంచి 7 వరకు కార్యక్రమం

తుళ్లూరు: రాజధాని అమరావతి వేదికగా ఉగాది పర్వదినం నాడు చారిత్రాత్మకంగా పీ-4 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. పేద ల అభ్యున్నతికి ప్రజలు, దాతలు, ప్రభుత్వ సహకా రంతో పీ-4 కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. వెలగపూ డిలోని సచివాలయం వెనుక ఆదివారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నది. 13 జిల్లాల నుంచి 12 వేల మంది సభకు హాజరు కానుండగా అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు.

వేడుకగా.. ఆవిర్భావ దినోత్సవం

- రేపల్లెలో ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్

- ఉత్సాహంగా తమ్ముళ్ల కార్యక్రమాలు
- వాడవాడలా పార్టీ జెండాల ఆవిష్కరణలు
- ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు
- రేపల్లెలో వేడుకలకు మంత్రి అనగాని, ఎంపీ కృష్ణ ప్రసాద్

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా తమ్ముళ్లు వేడుకగా జరుపుకున్నారు. పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను జిల్లా అంతటా నేతలు, కార్యకర్తలు కోలాహలంగా జరుపుకున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో, పట్టణాల్లోని వార్డులతో పాటు అన్ని గ్రామాల్లోనూ పసుపు పండుగను టీడీపీ శ్రేణులు సంబరంలా జరుపుకున్నాయి. వాడవాడలా టీడీపీ జెండాలు రెపరెపలాడాయి. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలు, చిత్రపటాలకు నేత లు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. వివిధ ప్రాంతాల్లో అన్నదా నం, కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 43 ఏళ్ల ప్రస్థానంలో పేదల కు టీడీపీ నేతృ త్వంలో సంక్షేమ కార్యక్ర మాలు అమలు జరిగాయని నేతలు గుర్తు చేసుకున్నారు. తెలుగువారికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తీసు కొచ్చారని కొనియాడారు. 43 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన పార్టీ టీడీపీ అని నేతలు చెప్పారు.

బాపట్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శ్రేణులతో కలిసి జెం డా ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేమూరులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు. ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ జెండాను ఆవిష్కరించగా, చీరాల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్య, అద్దంకి నియోజకవర్గంలో పలు చోట్ల వేడుకలను టీడీపీ నేతలు ఘనంగా జరిపారు



ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, నాయకులు

ఎన్టీఆర్‌తో తెలుగుకీర్తి ప్రపంచ వ్యాప్తం

రేపల్లె: తెలుగువాడి కీర్తిప్రతిష్ఠలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చి పేద, బల హీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైన తెలుగువాడు తలెత్తుకుని బతికేలా చేసిన ఘన త ఎన్టీఆర్‌దేనన్నారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసి అందినకాడికి దోచుకుని అప్పుల ఊబిలోకి దించి రాష్ట్రాన్ని అన్ని విధాలా జగన్ భ్రష్టుపట్టించా రన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పిం చడంతో పాటు, మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేసిన పార్టీ టీడీపీ అని అన్నారు. హైటెక్‌సిటీని నిర్మించి విజన్ 2020తో రాష్ట్ర భవిష్యత్తునే మార్చిన వ్యక్తి చంద్ర బాబున్నారు. యువనేత లోకేశ్ నేతృత్వంలో ఏ ప్రాంతీయ పార్టీ సాధించలేనట్లుగా కోటిమంది సభ్యత్వాన్ని టీడీపీ సాధించిందని తెలిపారు.

ముగ్గురికి కళారత్న.. ఇద్దరికి ఉగాది పురస్కారాలు

- అవార్డులను ప్రకటించిన ప్రభుత్వం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రభు త్వం ఇచ్చే అవార్డుల జాబితాను శనివారం ప్రక టించింది. ఇందులో జిల్లాకు చెందిన ఐదుగురికి చోటు దక్కింది. కళారత్న(హంస), ఉగాది పుర స్కారాలు రెండు విభాగాలుగా విభజించి అవా ర్డులకు ఎంపిక చేసింది. కళారత్న పురస్కారాలు ముగ్గురికి, ఉగాది అవార్డుల్లో ఇద్దరికి లిటరేచర్ విభాగం లోనే అవార్డులు వరించాయి. భట్టిప్రోలు మండలం ఓలేరుకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి నందివెలుగు ముక్తేశ్వరరావుకు కళారత్న (హంస) పురస్కారం దక్కగా, రేపల్లెకు చెందిన మన్నె శ్రీనివాసరావు, నగరంవాసి బొర్రా గోవర్ధన్‌కు లిటరేచర్ విభాగంలో కళారత్న అవార్డు వరించింది. ఇక ఉగాది అవార్డుల జాబితాలో చీరాల నియోజకవర్గం ఓడరేవుకు చెందిన వడాలి రాధాకృష్ణ, అద్దంకికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తికి ప్రభుత్వం అవార్డులు అందించనుంది.



ముక్తేశ్వరరావు

13 ఏళ్లుగా ఎన్నికల ఊసే లేదు

- నిధులు లేక గ్రామాల్లో సమస్యల గోల
- 2013లో జరిగిన ఎన్నికలు
- 2018లో జరగాల్సి ఉండగా, అనివార్య కారణాలతో ఆటంకం
- 2019లో వైసీపీ బైఫర్‌కేషన్‌తో అడ్డగోలు ప్రక్రియ
- దీంతో మూడు ముక్కలైన కొత్తపేట
- 5కిలో మీటర్ల దూరంలోని బుర్లవారిపాలెంలో కలిసిన కీర్తివారిపాలెం
- ఆగ్రహించి గ్రామస్థులు
- పాత పద్ధతిలో కొనసాగించాలని కోర్టుకు వెళ్లిన రెండు ప్రాంతాల ముఖ్య నాయకులు, గ్రామస్థులు
- నేటికీ ఎలక్షన్ జరగక సుమారు రూ.100కోట్ల నిధులకు నష్టం


కీర్తి వారి పాలెం వ్యూ

చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గం పరిధిలో పంచాయతీ, మండలాలకు సంబంధించి ఎన్నికలు జరిగి సుమారు 13 ఏళ్లు అవుతుంది. 2013లో ఎన్నికలు జరిగి పాలనా సాగింది. అనంతరం 2018లో ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి కొన్ని అనివార్య కారణాలతో ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది. అదే సమయంలో పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు, పరిపాలనా సౌలభ్యం కోసం పునర్విభజన నిర్వహించాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఈక్రమంలో 2019లో అధికారంలో ఉన్న గత వైసీపీ బైఫరికేషన్(విభజన, కలుపుకోవడం)ప్రక్రియను ప్రారంభించింది. దీంతో అప్పటి పాలకులు, గ్రామస్థాయి నాయకులు తోడై వారివారి స్వలాభాల కోసం తీర్మానాలు చేసి, కొన్ని గ్రామాలను సుదూరంగా ఉన్న పంచాయతీల్లో కలిపారు. ఈక్రమంలో పట్టణానికి సమీపంలో ఉండే కొత్తపేట మూడు ముక్కలయ్యాయి. ఈక్రమంలో కొత్తపేటలోని ప్రసాద్‌నగర్‌లో కొంతభాగం, రోశయ్య కాలనీ, ప్రతిభాభారతినగర్, వడ్డె సంఘం ప్రాంతాలు సుదూర ప్రాంతమైన పాపాయిపాలెంలో కలిపారు. భౌగోళికంగా వాడరేవు పంచాయతీలో ఉన్న కీర్తివారి పాలెంను సుమారు 5కిలో మీటర్లు దూరంలో ఉన్న బుర్లవారి పాలెంలో అరకొర తీర్మానాలతో అనుసంధానం చేశారు. అందుకు సంబంధించి అప్పటి అధికారులు 2019 డిసెంబర్‌లో ఉత్తర్వులు జారీ చేశారు. 2020లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ కూడా జారీ అయింది. దీంతో ఆగ్రహించిన కీర్తివారిపాలెం పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరక్టర్ గడ్డం శ్రీనివాసరావు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరి వాసు వేర్వేరుగా రిట్ పిటిషన్ 642/2020ను, మరో నెంబర్‌ను కోర్టులో దాఖలు చేశారు. అప్పటి ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌ను కూడా కలిసి సమస్యను వివరించగా ఆయన జోక్యంతో ఎన్నికలు నిలిచాయి. అయితే వేటపాలెం మండలం రామన్నపేటపై బైఫరికేషన్ ప్రభావం లేకపోవడంతో ఆ పంచాయతీలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. అంతేకాకుండా అనూహ్యంగా వీరి పిటిషన్‌ను సమర్థిస్తూ కోర్టు నాలుగు నెలలకే తీర్పు వెలువడించింది. దీంతో పాత పద్ధతిలో గ్రామాలను ఉంచి ఎన్నికలు జరపాల్సి ఉండగా, అప్పటి పాలకులకు గెలుపు ధీమా లోపించడంతో ఎన్నికలకు వెళ్లలేకపోయారు. పైగా కొవిడ్ ప్రభావంతో చాలా వరకు అన్ని వ్యవస్థలకు పూర్తి స్థాయిలో ఆటంకం ఏర్పడింది. అనంతర పరిస్థితులు సాధారణ స్థితికి చేరినా కూడా పాలకులు ఎన్నికలు నిర్వహించేందుకు మక్కువ చూపలేదు.


కొత్త పేట వ్యూ

నిధులు లేక గ్రామాలు అవస్థలు

నియోజకవర్గంలో ఇప్పటికే రూ.100కోట్ల నష్టం

ఈక్రమంలో 2013 తరువాత నుంచి ఎన్నికలు జరగక పోవడంతో ప్రస్తుతం ఎన్నికలు జరిగి సుమారు 13 ఏళ్లకు సంఖ్య చేరింది. అయితే పంచాయతీ, మండలాల పాలన లేకపోవడంతో అప్పట్లోనే కొంత వరకు 14వ ఆర్థిక సంఘం నిధులు అందలేదు. కాలక్రమేణా నియోజకవర్గంలో మేజర్ పంచాయతీలు. చిన్న పంచాయతీలు అన్ని కలుపుకుని సుమారు రూ.100కోట్లు నిధులు గాలిలో కలిశాయి. అయితే నిధులు లేకపోవడంతో తాగునీటి వసతులతో సహా అన్నిరకాల వసతులు సైతం కనుమరుగయ్యాయి. రహదారులు సరి లేవు. విద్యుత్ దీపాల వెలుగు లేదు. ఇక మరీ చిన్న గ్రామాల పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి.

ఎన్నికలు జరపాలని కోర్టు ఆదేశం



ఎన్నికలు జరపాలని సుమారు మూడు నెలల కిందట కోర్టును ఆశ్రయించాం. అందుకు కోర్టు సమర్థిస్తూ పాత పద్ధతిలో ఎన్నికలు ఆరు మాసాల్లో జరపాలని ఆదేశాలు ఇచ్చింది. అయినా పాలకులు, అధికారులు తమకేమీ పట్టనట్లు ఉంటున్నారు. 14వ సంఘం నిధులు అసలు రాకపోయినా, కనీసం ఇప్పటికైనా ఎన్నికలు జరిగితే 15వ ఆర్థిక సంఘం నిధులొచ్చే అవకాశం ఉంది. ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి సహకరించాలి.

- చుండూరి వాసు, మాజీ సర్పంచ్, కొత్త పేట

ప్రజాభిప్రాయం లేకుండా విభజన



సాధరణ సమావేశంలో అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయంతో గ్రామం విభజన జరగడంతో కోర్టును ఆశ్రయించాం, ప్రజాభిప్రాయం సేకరిస్తే అప్పట్లోనే సమస్యకు పరిష్కారం ఉండేది. కోర్టు మాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. కానీ ఎన్నికలు ఆగడంతో గ్రామాల్లో అభివృద్ధి లేక అధ్వానంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా ఎన్నికలు జరిగితే ప్రయోజనం.

- గడ్డం శ్రీనివాసరావు, పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్

ఉన్నతాధికారుల ఉత్తర్వుల కోసం వేచిచూస్తున్నాం



అప్పట్లో స్టే ఉండడంతో ఎన్నికల ప్రక్రియ నియోజకవర్గంలో జరగలేదు. ప్రస్తుతం కోర్టు స్టేని తొలగించింది. ఈక్రమంలో ఎన్నికలకు ఇబ్బంది లేకపోవడంతో విషయాన్ని ఉన్నతాధికారులకు పంపాం. వీలయినంత త్వరగా ఉత్తర్వులు రాగానే ఎన్నికలు నిర్వహిస్తాం.

- కేఎల్ ప్రభాకరరావు, గ్రామ పంచాయతీ అధికారి


ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

సమస్యలు లేని గ్రామంగా మారుస్తా

చినగంజాం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : సమస్య లేని ఊరుగా పెద గంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డికొత్తగొల్లపాలెంని మారుస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆవులదొడ్డికొత్తపాలెం గ్రామంలో ఏప్రిల్ 1వ తేదీన జరిగే పేదల సేవ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబ రానున్న నేపథ్యంలో శనివారం ఆయన పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి ఏలూరి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న హెలిప్యాడ్, కార్యకర్తల సమావేశ స్థలం, ప్రజావేదిక, పింఛన్ల పంపిణీ చేసే గృహాలు, రామాలయం తదితర వాటిని పరిశీలించారు. ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యలపై అర్జీలను స్వీకరించారు. యువతకు క్రీడా స్ఫూర్తి ఉండాలని సూచించారు. గణేష్, కార్తీక్, గోవిందు, దినేష్ విద్యార్థుల క్రికెట్ టీంలకు రెండు క్రికెట్ కిట్లను అందజేశారు. ముఖ్యమంత్రి పర్యటను విజయవంతం చేయాలని గ్రామస్థులను ఎమ్మెల్యే ఏలూరి కోరారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమంపై అవగాహన

చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మజీ సైనికులు, వారి కుటుంబాలకు అందించే సంక్షేమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.రజనీకుమారి అన్నారు. శనివారం మండల సమావేశం కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఏప్రిల్‌లో నాబార్డు ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శాంతయ్య, పర్వతం శ్రీనివాస్, మాజీ సైనికులు, వితంతవులు పాల్గొన్నారు.

పుట్టంరాజుకు ఉగాది పురస్కారం



అద్దంకిటౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా ప్రతి ఏటా అందించే ఉగాది పురస్కారంలో భాగంగా 2025కి సంబంధించి అద్దంకి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎంపికైనట్లు రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతిక సమితి విభాగం శనివారం వెల్లడించింది. ఈ సందర్భంగా సాహిత్య, కళా రంగాల్లో విశేష సేవలందించిన శ్రీరామమూర్తి, సాహిత్య కారునిగా, పరిశోధకునిగా సాంఘిక సేవకునిగా విశేష కృషి చేసి పలు పురస్కారాలను అందుకున్నారు. రచనలు, సాహిత్యంలో చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వం ఈ నెల 30వ తేదీన విజయవాడ తమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఉగాది పురస్కారాలకు ఎంపికైన పుట్టంరాజును సాహిత్య, కళారంగ ప్రముఖులు రఘురామ శర్మ, దేవపాలన, సత్యనారాయణ, పోలిరెడ్డి, సుబ్బారావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, మురళీసుధాకరరావు, కుమార్ పుట్టంరాజుకు శుభాకంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే ఏలూరి పరామర్శ

ఇంకొల్లు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : జడ్పీటీసీ మాజీ సభ్యుడు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుంజి వెంకట్రావు కుటుంబసభ్యులను శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఇటీవల వెంకట్రావు మాతృమూర్తి అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. పావులూరులో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం వెంట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంజమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఏలూరి వెంట మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, మార్క్, బోడెంపూడి సుబ్బారావు, రమేష్‌బాబు, సురేష్‌బాబు, రంగా ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

అద్దంకి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ సుబ్బరాజు అన్నారు. ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాలతో శనివారం రాత్రి నామ్ రోడ్డు వెంబడి నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలను సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీ చేశారు. ప్రధానంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, వ్యభిచారం జరిగే అవకాశం ఉన్న పాత, పాడుబడ్డ భవనాలు, ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు.

ఏసీబీ ఫోన్ కాల్ ఘటనపై కేసు

అద్దంకి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఏసీబీ అధికారిగా చెప్పి విద్యుత్ శాఖ అధికారి, సిబ్బందికి ఫోన్ చేసి బెదిరించిన సంఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి గురువారం విద్యుత్ టౌన్ ఏఈ శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు, లైన్‌మన్ లక్ష్మణ్‌ను డబ్బులు ఇవ్వాలని బెదిరించిన సంఘటనపై లైన్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ సుబ్బరాజు తెలిపారు.

సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

- సమస్యల పై ప్రశ్నించని కౌన్సిలర్‌లు
- ముఖం చాటేస్తున్న వైసీపీ కౌన్సిలర్‌లు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నోరు విప్పని టీడీపీ సభ్యులు
- సమగ్ర మంచినీటి పథకం ప్రయోజనం చేకూరేలా ప్రతిపాదనలు
- మున్సిపల్ కమిషనర్ రవీంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

అద్దంకి, మార్చి29(ఆంధ్రజ్యోతి): అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం సాదీసీదా గా జరిగింది. చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మొత్తం 20 అంశాలను ఆమోదించారు. కౌన్సిల్ లో పార్టీల బలాబలాలు పూర్తిగా తారుమారు కావడంతో వైసీపీ కౌన్సిలర్‌ల సంఖ్య తగ్గిపోవడంతో వారిలో కూడా పలువురు కౌన్సిలర్‌లు సమావేశానికి రాకుండా ముఖంచాటేస్తున్నారు. మొత్తం 20 మంది కౌన్సిలర్ లలో వైసీపీ పక్షంలో చైర్మన్‌తో పాటు 8 మంది మాత్రమే మిగలగా వారిలో కూడా శనివారం సమావేశానికి ఇద్దరు గైర్హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై గళం విప్పి ప్రశ్నించిన టీడీపీ కౌన్సిలర్‌లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నోరు విప్పటం మానేశారు. సంఖ్యాబలం తగ్గటంతో వైసీపీ కౌన్సిలర్ లు తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తూ నోరు విప్పడం లేదు. దీంతో మున్సిపల్ సమావేశం మొక్కుబడి గా సాగింది. ఎలాంటి సమస్యలు కూడా చర్చించకుండా అజెండా లోని అంశాలు ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల తో అద్దంకి పట్టణ సమగ్ర మంచినీటి పథకం ను మరింత విస్తరించే క్రమంలో ప్రస్తుతం నిర్మాణం లో ఉన్న మూడు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లతో పాటు అదనంగా బొమ్మనంపాడు రోడ్డు, వేలమూరిపాడు రోడ్డు, నాగులపాడు రోడ్డు లలోని లేఅవుట్ లతో పాటు టిడ్కో ఇళ్ళ వద్ద 4 వాటర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం చేసే విధంగా అంచనాలు రూపొందించటం జరిగిందన్నారు. కాలువ కట్టను మినీ బైపాస్ రోడ్డు గా మార్చే విధంగా నిధులు మంజూరు కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దేసు పద్మేష్, మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా ముగిసిన సర్వసభ్య సమావేశం

- కోరం కోసం అధికారుల అవస్థలు
- 15 మంది సభ్యులకు గాను ఐదుగురు హాజరు
- ప్రగతి నివేదికలతో మమ



మాట్లాడుతున్న ఎంపీడీవో కుసుమకుమారి

బల్లికురవ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మూడు మాసాలకు ఒక సారి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిర్వహించే బల్లికురవ మండల సర్వసభ్య సమావేశం శనివారం మొక్కుబడిగా జరిగింది. మెత్తం 15 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా వారిలో సమావేశానికి 5 గురే హాజరు అయ్యారు. ఉదయం 11 గంటలకు సమావేశం అని ముందుగా అధికారులు సర్క్యులర్ జారీ చేసిన ఎంపీటీసీ సభ్యులు 12 గంటల వరకు కూడా రాలేదు. కోరం కొసం అధికారులు ఎదురు చూపులు చుశారు. వచ్చిన ఎంపీటీసీ సభ్యులు కూడా సంతకాలు చేసి సమావేశం నుండి బయటకు వచ్చారు. ఎంపీపీ శ్రీలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు ప్రగతి నివేదికలు చదివి సమావేశాన్ని మమ అనిపించి ముగించారు. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయింపులు గాని కొత్త పనులకు ఆమోదంగాని చేపట్టలేదు. ఈ సమావేశంలో ఎంపీడీవో కుసుమకుమారి మాట్లాడుతు వేసవి దృష్ట్యా గ్రామాలలో ఉన్న తాగు నీటి చెరువులను ప్రజా ప్రతినిధులు గ్రామ స్థాయి అధికార్లు సమన్వయంతో నింపాలన్నారు. ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గిరినాయక్ మాట్లాడుతు జలజీవన్ మిషన్ ద్వారా రూ. 8. 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఏవో కుమారి మాట్లాడుతు రబీ సీజన్‌లో కంది, శనగ పంటలు పండించిన రైతులు కొమ్మినేనివారిపాలెంలో ఉన్న కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలన్నారు. వైద్యాధికారి రవితేజ మాట్లాడుతు వేసవిలో ఎండల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తహసీల్దార్ రవినాయక్ మాట్లాడుతు భూ సర్వే పనులు తుది దశకు చేరాయని రైతులు దగ్గర ఉండి సర్వే చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ఓటర్ల జాబితా తయారు చేయాలి


బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి కుమారి

అద్దంకి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తప్పులు లేకుండా సకాలంలో ఓటర్ల జాబితా తయారీ పై బిఎల్‌ఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని అద్దంకి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ విజయజ్యోతి కుమారి అన్నారు. అద్దంకి పట్టణ, మండల పరిధిలోని బూత్ లెవల్ అధికారులు(బిఎల్‌ఓ)లు కు శిక్షణా కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ల చేర్పులు, తొలగింపులు, మార్పుల పై అవగాహన కల్పించారు. ప్రధానంగా క్షే త్ర స్థాయిలో పూర్తి స్థాయి అవగాహన తో ఓటర్ల జాబితా తయారు చేస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావు అన్నారు. కొన్ని సందర్భాలలో కనీసం డెత్ క్లైమ్ లను కూడా తొలగించకుండా యథావిధిగా ఉంచడంతో అభ్యంతరాలు మరింత ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఈ సమావేశం లో తహసీల్దార్ శ్రీచరణ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, డిప్యూటీ తహసీల్దార్ సు బ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరినీ ఓటర్ల చేర్పించండి

మేదరమెట్ల : అర్హులైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించి ఓటర్ల జాబితాలో చేర్చాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అద్దంకి రిటర్నింగ్ అధికారి విజయజ్యోతికుమారి తెలిపారు. శనివారం కొరిశపాడు మండల కార్యాలయంలో అధికారులు, బీఎల్వోలకు ఆమె అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. ఓటర్‌లిస్ట్‌లో చనిపోయిన వారి పేర్లు, బదిలీ చేయించుకున్న వారి పేర్లు తొలగించాలన్నారు. ఆధార్ అనుసంధానం చేయడం వలన ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందిచవచ్చన్నారు. సభలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, డీటీ మెహతాజ్, రీసర్వే డీటీ రవికాంత్, వీఆర్వోలు పాల్గొన్నారు.


స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్కౌట్స్‌తో బంగారు బాటలు

చినగంజాం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల స్థాయిలోనే బాలల సంపూర్ణ ఎదుగుదలకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సరైన బంగారు బాటలు వేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సంబంధించిన విషయాలపై విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నాగేశ్వర రావు, ఎ.వీరాచారి, కెనాగరాజు, గైడ్ కెప్టెన్ కె.సెల్వియాగ్లోరి, స్కౌట్స్ మాస్టర్ ఎం.అనిల్‌కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలో రేణంగివరం విద్యార్థుల ప్రతిభ


విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంఈవో వీరాంజనేయులు

పంగులూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండల స్థాయిలో గణితంపై నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో రేణంగివరం విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. మండలంలోని కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం 8వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో పోటీ పరీక్ష నిర్వహించారు. మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. రేణంగివరం విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోగా, కొండమంజులూరు, బూదవాడ, కోటపాడు పాఠశాలల విద్యార్థులు వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఎంఈవో వీరాంజనేయులు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో అజిత్ ట్రస్ట్ చైర్మన్ వీరనారాయణ, హెచ్ఎంలు వేణుబాబు, శ్రీహరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాధాకృష్ణమూర్తికి సాహితీ పురస్కారం



చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగు సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్టత చాటుకున్న సాహితీవేత్త వడలి రాధాకృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ సాహితీ పురస్కార అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు అధికారుల నుంచి శనివారం సమాచారం అందుకున్న ఆయన్ని పలువురు అభినందించారు. ఉగాది సందర్భంగా ఆదివారం విజయవాడలో జరుగుతున్న వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రాధాకృష్ణమూర్తి పురస్కారాన్ని అందుకోనున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఆర్వోబీ వంతెన కింద శనివారం రైలు ఢీకొని వ్యక్తి (50) మృతి చెందారు. అతడిని స్థానికుడిగా గుర్తించారు. పట్టాలు దాటుతున్న క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొని మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పెట్రోలు బంకు మేనేజర్‌పై దాడి

సంతమాగులూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డులో విజయసాయి పెట్రోలు బంకులో మేనేజరుగా పనిచేస్తున్న నారికేలపు శ్రీనివాసరావుపై కామేపల్లి గ్రామానికి చెందిన దుద్దుకూరి రామాంజనేయులు, మరో ఇద్దరు దాడి చేశారని బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతమాగులూరు ఎస్ఐ తెలిపారు. బాధితుడు నరసరావుపేట పట్టణంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

శింగరకొండలో వైభవంగా కదళీఫల పూజ

అద్దంకి, మార్చి29(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో శనివారం కదళీఫల పూజ వైభవంగా జరిగింది. అమావాస్య సందర్భంగా శనివారం వేదపండితులు, పూజారులు 11 ఆవృత్తములు గా 10 వేల అరటిపండ్ల తో దశ సహ స్ర కదళీఫల పూజ నిర్వహించారు.ఉభయదాతలు గా గుంటూరు కు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు,యశోద దంపతులు పాల్గొన్నారు. శనివారం కావటం తో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలలో పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో ఆహార పదార్థాల పరిశీలన

అద్దంకి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ రవీంద్ర పరిశీలించారు. ఆహారపదార్థాలను రుచి చూశారు. ఆహార పదార్థాల నాణ్యత తోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం


కాకానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు


టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు వీరయ్య


పర్చూరు బొమ్మల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ముప్పవరంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ మండల నాయకులు

గ్రామాగ్రామాన ఎగిరిన పచ్చ జెండాలు

అద్దంకి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్ఠలను కాపాడాలన్న లక్ష్యంతో రూపొందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని కాకానిపాలెం, నర్రావారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయం, రాజీవ్‌కాలనీ తదితర ప్రాంతాలలో పార్టీ జెండాలను ఎగురవేశారు. నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో వేలమూరిపాడుకు చెందిన చెవుడు, మూగ మహిళ బిందుకు కుట్టు మిషన్‌ను అందజేశారు. కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, మన్నం త్రిమూర్తులు, సందిరెడ్డి శ్రీనివాసరావు, మన్నెం ఏడుకొండలు, సందిరెడ్డి రమేష్, ధర్మవరపు నాగేశ్వరరావు, గోవాడ శ్రీకాంత్, కౌన్సిలర్‌లు మాగులూరి తిరుపతమ్మ, రమేష్, మురళీసుధాకర్, కాకాని అశోక్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. అలాగే నాగులపాడు, చినకొత్తపల్లి, తిమ్మాయపాలెం, ధేనువకొండ, జార్లపాలెం, కొటికలపూడి, గోవాడ, చక్రాయపాలెం,వెంపరాల, శింగరకొండపాలెం, మణికేశ్వరం, కొంగపాడు, విప్పర్లపాలెం తదితర గ్రామాలలో టీడీపీ జెండాలను ఎగురవేశారు.

బల్లికురవ : టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు కొండేటి ఇజ్రాయల్, గొట్టిపాటి లక్ష్మయ్య తదితరులు జెండాను ఎగురవేశారు. నక్కబొక్కలపాడులో టీడీపీ నేతలు ధూళిపాళ్ల బుల్లిరామయ్య, వెంకట్రామయ్య, గుంటుపల్లిలో నాయకులు గోవిందరావు, కూకట్లపల్లిలో పందిరి అబ్రహం, చిన అంబడిపూడిలో అంజయ్య పార్టీ జెండాలను ఎగురవేశారు.

పంగులూరు : మండలంలోని పలు గ్రామాలలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముప్పవరం గ్రామ ప్రధాన కూడలిలో జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పంగులూరు, చందలూరు, రేణంగివరం, ఆరికట్లవారిపాలెం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, ఏడుకొండలు, సుబ్బారావు, సర్పంచ్ పెంట్యాల కిష్టారావు, సహదేవుడు, ఓబులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. పి.గుడిపాడు, ధైవాలరావూరు, పమిడిపాడు, రావినూతల, తమ్మవరంతో పాటు అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : అన్ని గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తేలప్రోలు రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించిన అందరికీ అండగా ఉంటా : ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో శనివారం పసుపు జెండాలు రెపరెపలాడాయి. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా పేరాల్లోని వాడరేవు బస్టాండ్ కూడలి వద్దకు చేరుకుని జెండాను ఆవిష్కరించారు. నిజమైన ప్రజా సేవ కోసమే పార్టీ ఆవిర్భవించిందిదన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం నాయకులు, కార్యకర్తల కృషి మరువలేనిదన్నారు. చీరాలకు విచ్చేసిన ప్రారంభ రోజుల్లో ఘోరంగా తనను అవమానించినట్లు చెప్పారు. తనపై కూడా పలుమార్లు దాడికి యత్నించిన విషయాలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఏ జన్మ పుణ్యమో టీడీపీ కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. ఆదరించిన అందరికీ అండగా ఉంటానని కొండయ్య పేర్కొన్నారు. చీరాల అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తానని, కుందేరు ప్రక్షాళన చేసి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటానని వివరించారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి అందరిని ఉత్సాహ పరిచారు. అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

మార్టూరు : రైతులు కోసం, రైతు కూలీలు కోసం, పేదలకోసం తెలుగుదేశం పార్టీని ప్రారంభించిన ఎన్టీఆర్ తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పినవ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం టీడీపీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. తొలుత క్యాంపు కార్యాయం వద్ద భారీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు తరువాత నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ కేవలం ఒక వ్యక్తి స్వార్థం కోసం, అక్రమ సంపాదన కోసం స్థాపించిన వైసీపీ హయాంలో ఐదేళ్ల రాష్ట్రంలో చీకటి పాలన సాగిందన్నారు. మదరాసీలుగా పిలిచే మన తెలుగువారి కోసం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ పాలనలో ప్రజలు స్వేచ్ఛావాయువులు,శాంతియుతజీవనం సాగిస్తారనే బలమైన నమ్మకంతో తిరిగి టీడీపీకి, కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు,నాయుడు హనుమంతరావు, వీరయ్యచౌదరి, హరిబాబు, నాగేశ్వరరావు, రంగయ్యచౌదరి, షేక్ షంషుద్దీన్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, షేక్ రజాక్, శివనాగేశ్వరరావు, ఆదినారాయణ పాల్గొన్నారు. అలాగే యద్దనపూడి మండలంలో వేడుకలు నిర్వహించారు.

పర్చూరు : టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. బొమ్మల సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు కోడూరి శేషబ్రహ్మచారి, సతీష్, రాము, వెంకటేశ్వర్లు, వీరయ్య చౌదరి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివపార్వతి, ఎంపీటీసీ సభ్యుడు శేషరత్నం, నల్లగొర్ల శ్రీరాములు, దగ్గుబాటి చౌదరి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు ఇంకొల్లు నాగులచెరువుకట్ట వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, రావిపాటి సంధ్యారాణి, అనంతలక్ష్మి, బింధుమాధవి, రఫీ, మీరావలి పాల్గొన్నారు.

చినగంజాం : టీడీపీ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు పొదవీరయ్య జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ అబ్దుల్ కలాం అజాద్, చెరుకూరి రాఘవయ్య, నక్కల వెంకటనారాయణ, కొండ్రగుంట శ్రీహరి, టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, కోకిభాస్కర్‌రెడి, బి.రమేష్‌బాబు, రాజు వెంకటేశ్వరరెడ్డి, బీవీ.రవణారెడ్డి ఎన్‌వీ.రాఘవులు, చినగంజాం గ్రామ సర్పంచ్‌లు రాయని ఆత్మారావు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు


వీఆర్వో దంపతులను సత్కరిస్తున్న తహసీల్దార్

ఉత్తమ సేవలతో ప్రజా మన్ననలు పొందాలి

పంగులూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ప్రజలకు తగిన సేవలు అందించడం ద్వారా ప్రతి ఉద్యోగి ప్రజా మన్ననలు పొందాలని తహసీల్దార్ పీ సింగారావు అన్నారు. అలవలపాడు గ్రామ వీఆర్వో ఉద్యోగ విరమణ సందర్భంగా కార్యాలయంలో కోటేశ్వరరావు దంపతులను తహసీల్దార్, సహచర ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరావు, పీటర్, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి సునీత, వీఆర్వోలు పరశురామిరెడ్డి, బాపయ్య, రవి, చింపారావు, నాగార్జున పాల్గొన్నారు.

ఉగాది, రంజాన్ వేడుకల్లో చిన్నారులు


పంచాంగశ్రవణాన్ని వింటున్న చిన్నారులు

మార్టూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా శనివారం స్థానికంగా గల శ్రీహర్షిణి విద్యా సంస్థల్లో చిన్నారులతో ముం దస్తు పండుగ వేడుకను నిర్వహించారు. ఉగాది పం డుగ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. సంప్రదాయాలను, వస్త్రధారణపై విద్యార్థులకు అవగాహన కలిగేవిధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు, ఏవో అజ య్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

రుణ ప్రణాళిక రూపొందించాలి

పంగులూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : స్వయం సహాయక సం ఘాల జీవనోపాధి కోసం రూపొందించే సూక్ష్మ రుణ ప్రణాళికలో కు టుంబ ఆదాయ, వ్యయాలను పొందుపరచాలని ఏపీఎం జ్యోతి ప్రసాద్ అన్నారు. పంగులూరు స్త్రీశక్తి భవన్‌లో శనివారం జరిగిన ఎస్‌హెచ్ గ్రూపుల సూక్ష్మ రుణ ప్రణాళిక తయారీపై వీవోఏలకు జరిగిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ ప్రణాళిక తయారీలో వివరాలను సంబంధిత యాప్‌లో పొందుపరచాలన్నారు. ఐదు సంఘాలకు ఒక వీవోఏను ప్రణాళిక రూపకల్పనకు నియమించామని, 4 నుంచి సర్వే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, భారతి, సీసీలు సాల్మన్. చంద్రశేఖర్, వీవోఏలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్


బీఎల్వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రవినాయక్

ఓట్ల చేర్పులకు దరఖాస్తు చేసుకోవాలి

బల్లికురవ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో కొత్త ఓట్ల చేర్పులకు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రవినాయక్ కోరారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోల సమావేశం జరిగింది. ఈసందరభంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో ఓటర్లతో మమేకమై వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులు ఉంటే వారికి దరఖాస్తులు స్వీకరించి సరిచేయాలన్నారు. వివాదాలకు తావులేకుండా బిఎల్వోలు పనిచేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, సర్వే డీటీ ప్రహర్ష పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెరగాలి

బల్లికురవ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరగాలని ఏపీడీ కోటయ్య నాయక్ సూచించారు. శనివారం కార్యాలయంలో సిబ్బందితో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రోజువారీగా కూలీలకు వేతనం రోజుకు రూ.307 నిర్ణయించిందని కూలీలు పనులు చేస్తే వారికి కూలి గిట్టుబాటు అవుతుందన్నారు. వేసవి ఎండల ప్రభావం కూలీలపై పడకుండా ఉదయం పనులకు వచ్చేలా వారికి చూడాలన్నారు. గ్రామాలలో వలస కూలీలకు పనులు చుపించాలన్నారు. సమావేశంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి


సెమినార్‌లో మాట్లాడుతున్న సాహితి

చీరాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ప్రతి మహిళ, యువత సామాజిక, ఆర్థిక వనరులను ఉపయోగించుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఏపీ కన్సల్టెంట్, టూరిజం విభాగం ప్రతినిధి దివి సాహితి అన్నారు. శనివారం సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించి సెమినార్ నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందించే రుణాలు, రాయితీ సౌకర్యాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సాహితి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జగదీష్, చాంద్‌బాషా, ఎంబీఏ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ దూకుడుకు టీడీపీ అడ్డుకట్ట

యద్దనపూడి, (మార్టూరు) మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : యద్దనపూడి మండలం చిమటావారిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి కొంత మంది వైసీపీ నేతలు దూకుడుగా వ్యవహరించి, గ్రామంలో టీడీపీ నేతలతో గొడవకు దిగేందుకు పథకం రచించారు.అయితే గ్రామంలోని టీడీపీ నేతలు సమస్యాత్మకంగా కాకుండా,శాంతియుతంగా ఆలోచన చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. టీడీపీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి గ్రామంలోని పార్టీ జెండాకు నేతలు పసుపు రంగు వేయించారు. అయితే అర్ధరాత్రి సమయంలో పసుపు రంగు వేసిన జెండాకు గ్రామంలోని కొంతమంది వైసీపీ నేతలు అతితెలివిగా ఇతర రంగులు పూశారు. తరువాత ఈ విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు ఆగ్రహానికి గురికాకుండా, ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఈ విషయాన్ని సీఐ ఎం.శేషగిరిరావు, ఎస్‌ఐ రత్నకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో సీఐ శేషగిరిరావు పోలీసులను ఘటనా స్థలానికి పంపించి విచారణ చేశారు. గ్రామంలోని రెండు పార్టీలకు చెందిన వ్యక్తులను స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ చేశారు. పార్టీ జెండాకు తిరిగి పసుపురంగును వేయడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్‌పై పోక్సో కేసు

వేటపాలెం(చీరాల), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కట్టా రవిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పందిళ్లపల్లికి చెందిన 16 ఏళ్ల మైనర్‌ను కొంతకాలంగా వేధించడంతో పాటు శుక్రవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆమెను బ్లేడుతో బెదురింపులకు పాల్పడ్డాడు. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన మహిళా కూలీ మృతి

పంగులూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మిరప కోతలకు ఈ నెల 19వ తేదీన వెళ్తూ రేణంగివరం సమీపంలో కూలీల ఆటో తిరగబడిన ఘటనలో గాయాలపాలై చికిత్స పొందుతున్న మహిళా కూలీ కొమ్ము సలోమి (55) శనివారం మృతి చెందింది. మండలంలోని ముప్పవరం నుంచి రావినూతలలో మిరప కోతలకు ఆటోలో బయలు దేరిన మహిళా కూలీలు రోడ్డు ప్రమాదాని గురయ్యారు. ఈ ఘటనలో ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డారు. వీరిలో ముప్పవరం గ్రా మానికి చెందిన కొమ్ము సలోమిని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు, అనంతరం గుంటూరు రిమ్స్‌కు తరలించారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ సలోమి శనివారం మృతి చెందారు. ఆమె మృతిపట్ల టీడీపీ నేతలు ఏడుకొండలు, రమేష్ సంతాపం తెలిపారు.

మూడు స్కానర్లు పోయాయని ఫిర్యాదు

మార్టూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఎంపీడీవో కార్యాలయం నుంచి వలపర్ల గ్రామానికి తీసుకువెళుతున్న 8 స్కానర్లలో మూడు స్కానర్లు మార్గమధ్యలో పోయాయని వెల్ఫేర్ అసిస్టెంట్ కే లలితకుమారి శనివారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వలపర్ల గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లలితకుమారి శనివారం ఎంపీడీవో కార్యాలయం నుంచి స్కానర్లను వలపర్లకు తీసుకువెళుతుండగా ఈ ఘటన జరిగిందని ఆమె స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సాయంతోనే సంతృప్తి

పేరాల(చీరాల), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : నలుగురికి సాయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని పద్మ భాస్కర్ ఫౌండర్ గంటా అనిల్‌కుమార్ అన్నారు. శనివారం పేరాల వెంగళరావు నగర్‌లోని 40 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు.


ముస్లింలకు రంజాన్ తోఫాను అందిస్తున్న అనిల్‌కుమార్




నేడు, రేపు పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

నెల్లూరు (హరనాథపురం), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండుగలు అయినా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పని చేస్తాయి. ఆర్థిక సంవత్సరం ముగింపు రోజులు కావటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయిం తీసుకుంది. సాధారణంగా సెలవు దినాల్లో రిజిస్ట్రేషన్లు చేస్తే రూ.5వేలు అదనంగా చెల్లించాలి. అయితే ప్రభుత్వమే సెలవు లేదని ప్రకటించటంతో ఆ అదనపు రుసుము చెల్లించకుండా రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చు.

కొత్త కొత్త ఆశలతో..

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం నేడు ఆరంభం ● గ్రామదేవతలకు పూజలు, ఉత్సవాలు



నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : ఉగాది... తెలుగు వారికే ప్రత్యేకమైన, ప్రీతిపాత్రమైన పండుగ. కొత్త ఏడాదికి ఆరంభ దినం. ఆకురాలే శిశిరం పోయి కొత్త చిగుళ్ల, కోటి ఆశల వసంతానికి స్వాగతం పలికేరోజు. ఇక ఏడాదంతా గుర్తుండిపోయే షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి. క్రోధినామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ శ్రీవిశ్వావసు నామ సంవత్సరాన్ని ఘనంగా ఆహ్వానించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. క్రోధినామ సంవత్సరంలో ప్రజలు అనేక ఇబ్బందులు, ఈతిబాధలు, అధిక ధరలతో సతమతమయ్యారు. ఆ చేదు జ్ఞాపకాలను మరిచిపోయి కొత్త సంవత్సరంలో అందరూ బాగుండాలని కోరుకుంటూ తమ ఇష్టదైవాలకు విశేష పూజలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మహాలక్ష్మి, పార్వతి, సరస్వతి, విష్ణు, మహేశ్వర, బ్రహ్మాది దేవతలకు విశేష పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే ఏడాది పొడవునా పిల్లాపాపలు, గొడ్డుగోద పాడిపంటలతో చల్లగా కాపాడాలని కోరుతూ గ్రామ దేవతలకు విశేష పూజలు, నగరోత్సవాలు జరపనున్నారు.

● ఉగాది పచ్చడి ప్రాముఖ్యత

ఉగాది పండుగకు కేంద్ర బిందువు ఉగాది పచ్చడి. ఇందులో పుల్లని చింతపండు, తీపి బెల్లం, ఉప్పు, కారంగా ఉండే కారం, చేదు వేప చిగుళ్ల పూత, మామిడి పిందెలతో పచ్చడి చేస్తారు. ఉగాది రోజు ఈ పచ్చడి సేవిస్తే ఆరోగ్యం వృద్ధితోపాటు జీవితంలో ఈ ఏడాదిలో ఎదురయ్యే అన్ని సమస్యలను ఎదురయ్యే సమస్యలు ఉగాది పచ్చడిలా ఉంటాయని ప్రజలకు సంకేతంగా ఉంటుంది.

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం రేవతి నక్షత్రంతో ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరంలో సంపద సమృద్ధిగా ఉంటుంది. ప్రజలు సంతోషంగా ఉంటారని పంచాంగం, జ్యోతిష్యం చెబుతోంది. చేసే పనులు, ప్రయత్నాలకు బలం చేకూరుతుంది. అయితే విజయం సాధించాలి అంటే తెలివితేటలు ప్రదర్శించాల్సిందే. రైతులకు కొంత పంట ఇబ్బంది అయినా గిట్టుబాటు ధర లభిస్తుంది.

శుభఘడియలు

ఉగాది సందర్భంగా ఆదివారం నాడు శుభ ఘడియలు, చేయవలసిన కార్యక్రమాలు పంచాంగకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 నుంచి 7.30లోపు, తిరిగి ఉదయం 9 నుంచి 11.30 గంటల లోపు నూతన వస్త్రధారణ, నూతన యజ్ఞోపవేతం ధారణలతోపాటు ఉగాది పచ్చడి సేవించాలి. ఉదయం 9 నుంచి సాయంత్రం 3గంటలలోపల బెల్లం, చింతపండు, బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేయుట శుభకరం. సాయంత్రం 3 నుంచి 4.15 లోపు తిరిగి 6 నుంచి 7గంటలలోపు తూర్పు, ఉత్తర దిశల్లో ప్రయాణం చేయాలి. ఉదయం 9.28, లేదా 9 నుంచి 11.30 గంటల లోపు నూతన అకౌంట్ బుక్ ప్రారంభిస్తే వ్యాపారాల్లో మంచి లాభాలు వస్తాయని తెలిపారు.

షడ్రుచులు కలగలసిన పచ్చడి రుచి చూడటం.. భవిష్యత్తుపై కొంగ్రొత్త ఆశలతో పంచాంగాన్ని వినడం.. తెలుగుదనం ఉట్టిపడేలా కవితాగానాన్ని ఆలపించడం.. ఇవీ ఉగాది నాడు ఆవిష్కృతమయ్యే దృశ్యాలు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తమకంతా శుభం కలగాలంటూ వచ్చే భక్తుల కోసం దేవాలయాలు ముస్తాబయ్యాయి.



విద్యుద్దీప వెలుగుల్లో ఇరగాళమ్మ ఆలయం

ఈ సంవత్సరం వర్షాలు ఆశించినస్థాయిలో కురుస్తాయి. అయితే కొత్త వ్యాధులు వ్యాప్తి చెంది అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. పండితులు, గురువులను సంప్రదించి ముహూర్తాలు నిర్ణయించుకుని పనిచేస్తే విజయవంతం అవుతాయి. ఆదివారం ఉగాది సందర్భంగా జిల్లావ్యాప్తంగా గ్రామదేవతలు, అమ్మవారి ఆలయాల్లో విశేష అభిషేకాలు, అలంకారం, పంచాంగ శ్రవణాలు, వాహన సేవలు భారీగా జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవదాయ శాఖ పరిధిలో జిల్లాస్థాయిలో నలుగురు అర్చకులు, వేదపండితులను రూ.10 వేలు నగదు పారితోషకం, పట్టువస్త్రాలను సన్మానించనున్నారు. అలాగే ప్రతి ఆలయంలో అర్చకులు సన్మానాలు, పంచాంగ శ్రవణాలు నిర్వహిస్తున్నారు.



ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్

● వేడుకలకు ఆహ్వానం

ఉగాది వేడుకలకు తరలిరావాలని జిల్లా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు, కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9గంటలకు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నాదస్వరం, స్వాగత నృత్యం, పంచాంగ పఠనం, కవి సమ్మేళనం, ఉగాది పురస్కారాలు జరుగుతాయని తెలిపారు. అధికారులంతా సంప్రదాయ వస్త్రాలు ధరించి రావాలని కోరారు.

● 8 మందికి పురస్కారాలు

ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాకు చెందిన 8 మందికి పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అందజేయనుంది. వి.మాధవరావు (మ్యాజిక్), దోర్నాల హరిబాబు (టీవీ, సినీ నటుడు), దానం అంకయ్య (జానపదం), ఈతకోట సుబ్బారావు (సాహిత్యం), టేకుమళ్ల వెంకటప్పయ్య (సాహిత్యం), ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ (సాహిత్యం, డైరెక్టర్ ప్రాచీన తెలుగు విజ్ఞాన కేంద్రం, ఓజిలి మునికుమారి (సంగీతం) మండలి రఘురామ్ (సామాజికసేవ) ఉన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వీరు ఉగాది పురస్కారం అందుకోనున్నారు.



పూజాసామగ్రి కొనుగోలు చేస్తున్న నగరవాసులు



తమ్ముళ్ల సంబరం

● ఊరూరా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ● జిల్లావ్యాప్తంగా రెపరెపలాడిన పసుపుజెండా



ఆత్మకూరులో నాయకులతో కలిసి పాల్గొన్న మంత్రి ఆనం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు టీడీపీ జెండాలను ఎగరవేశారు. బాణాసంచా పేలుళ్ల నడుమ కేకులు కట్ చేయించి, అందరికీ పంచిపెట్టారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానాలు ఆయా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

● నెల్లూరు (వైద్యం) : రాజకీయాలలో సంచలనాత్మక మార్పులు తీసుకువచ్చింది దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావేనని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులను ప్రోత్సహించి సామాన్యులను సైతం రాజకీయాల్లోకి ఆహ్వానించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి మంత్రి లోకేష్ నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా నేతలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీమంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, టీడీపీ నేతలు చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, అనూరాధ, ధర్మవరం సుబ్బారావ్, రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు : టీడీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న అజీజ్, పక్కన మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి తదితరులు



ఉదయగిరిలో 43 కిలోల కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సురేష్

● ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల డ్రామాతో రాజధాని లేకుండా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. శనివారం ఆత్మకూరులో మంత్రి ఆనం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అంతకముందు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి గొప్ప రాజధానిగా అడుగులు వేస్తుందన్నారు.





ఇటీవల మృతిచెందిన న్యాయవాది చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి

కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు

● యువ న్యాయవాదులకు హైకోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డి పిలుపు

నెల్లూరు (లీగల్, ఆంధ్రజ్యోతి) : న్యాయవాది కష్ట పడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి కె. శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రాత్రి జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన నెల్లూరు బార్ అసోసియేషన్ వార్షికోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టిన న్యాయవాది ఓ స్వాప్నికుడిలా కలలు కనాలి.. అలా కన్న కలలను సాకారం చేసుకోవా లంటే నిరంతరం పుస్తక పఠనం, కఠోర శ్రమ చేస్తే జీవితంలో పైకి ఎదుగుతారని అని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి రాగానే సరిపోదని, సీనియర్ న్యాయవాదులు కేసులు చేసేటప్పుడు వారు ఎలా చేస్తున్నారు.. కక్షిదారులతో వారు ఎలా మాట్లాడుతున్నారనేది కూడా పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు సీనియర్ల దగ్గర తగిన శిక్షణ పొంది వృత్తిలో మెలకు వలను నేర్చుకోవాలన్నారు. న్యాయవాద వృత్తి నిరంతర ప్రక్రియ అని, న్యాయవాది నిత్య విద్యార్థిగా అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన తన గురువు వద్ద వృత్తికి సంబంధించి నేర్చుకున్న మెలకువలను గుర్తు చేసుకున్నారు. అలాగే న్యాయవాదులు తాము చేస్తున్న వృత్తికి న్యాయం చేయాలి, తనను నమ్మి వచ్చిన కక్షిదారుడికి నిబద్ధతతో కూడిన విలువలు కలిగిన విధంగా కేసులను వాదించాలని న్యాయవాదులకు ఉద్బోధించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. యామిని మాట్లాడుతూ కేసులు త్వరి తగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించా లని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షుడు పి.ఉమా మహేశ్వరరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులను హైకోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డి సత్కరించారు. అలాగే ఇటీవల మృతి చెందిన న్యాయవాదుల చిత్రపటాలను ఆవిష్కరించారు. అనంతరం హైకోర్టు జడ్జి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ నేతలు వర ప్రసాద్, స్వర్ణా ప్రసాద్, నాపూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిరైన ఆనందం!

● మనవడి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి వస్తుండగా ప్రమాదం
● హైవేపై కారును ఢీకొన్న బొలెరో వాహనం
● అమ్మమ్మ, పెద్ద మనవడి మృతి
● మరో నలుగురికి తీవ్రగాయాలు



జాతీయ రహదారిపై ఢీకొన్న వాహనాలు





బట్టే కొండమ్మ, వీరబ్రహ్మం మృతదేహాలు

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : బంధుమిత్రులతో ఎంతో ఆనందంగా మనవడి తొలి పుట్టిన రోజు వేడుకలు జరుపుకొన్న ఆనందం ఆ కుటుంబంలో ఎంతోసేపు నిలవలేదు. స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో బొలెరో వాహన రూపంలో వచ్చిన మృత్యువు ఇద్దరిని పొట్టన పెట్టుకుంది. కారును ఓ బొలెరో వాహనం ఢీకొనడంతో వృద్ధురాలి సహా, పెద్ద మనవడు మృతి చెందారు. శనివారం ఉదయం వరికుంటపాడు పోలీస్‌స్టేషన్ సమీపంలో హైవేపై జరిగిన ఈ ప్రమాదం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.

ప్రకాశం జిల్లా పెద చెర్లోపల్లి మండలం పెద బొట్టుపల్లికి చెందిన బొట్టే కొండమ్మ రెండో కుమార్తె కలువాయి మండలం చీపినాపి గ్రామంలో ఉంటోంది. ఈమెకు కలిగిన మగ బిడ్డ తొలి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం రాత్రి చీపినాపిలో జరగ్గా, కొండమ్మ ఇతర బంధువులు పాల్గొన్నారు. శనివారం తెల్లవారుజామున కొండమ్మ సహా బంధువులంతా కారులో తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోని వరికుంటపాడు పోలీస్‌స్టేషన్ సమీపంలో హైవేపై సత్యసాయి జిల్లా కదిరి నుంచి బత్తాయి, పూల లోడుతో విజయవాడకు వెళ్లిన బొలెరో వాహనం తిరుగు ప్రయాణంలో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. వేగంగా పరుగులు తీస్తున్న బొలెరో యాక్సిల్ విరిగిపోవడంతో అదుపుతప్పి కారు మీదకు దూసుకెళ్లింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108, ఇతర వాహనాల్లో హుటాహుటినా ఉదయగిరి, ప్రకాశం జిల్లా పామూరు వైద్యశాలలకు తరలించారు. ఉదయగిరి మండలం దాసరపల్లి వద్ద బట్టే కొండమ్మ (50) మృతి చెందింది. పామూరులో చికిత్స పొందుతున్న పెద్ద కుమార్తె కుమారుడు బోనం వీరబ్రహ్మం (19) మృతి చెందాడు. మిగిలిన మరో నలుగురు వైద్యశాలల్లోనే చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో వాహనాల ముందు భాగం దెబ్బతిని వాటిల్లోని సామగ్రి రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్ఐ రఘునాథ్ ఘటనా స్థలిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను స్టేషన్‌కు తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఆత్మకూరు మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ.30.36 కోట్లు

ఆత్మకూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పురపాలక సంఘం వార్షిక బడ్జెట్‌ను రూ.30.36 కోట్లతో కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రారంభ నిల్వ రూ.8.3 కోట్లు, పన్నుల వసూలు రూ.3,43 కోట్లు, ఇతర ఆదాయం రూ.7.33 కోట్లు, వినోదపు పన్ను రూ.50వేలు, సర్‌చార్జి స్టాంపు డ్యూటీ రూ.1.8 కోట్లు, గవర్నమెంటు గ్రాంట్స్ రూ 12.3 కోట్ల అంచనాతో బడ్జెట్‌ను తయారు చేశారు. నిల్వ రూ. 2.8 కోట్లుగా చూపించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆత్మకూరులో ప్రతి మూడు నెలలకోసారి అభివృద్ధి పనుల జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్ వైస్‌చైర్మన్ సర్దార్, శ్రావణ్‌కుమార్, ఎక్స్‌అఫిషియో సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం పీఎంఅజయ్, ఉన్నతి పథకాల ద్వారా పొదుపు సంఘాల మహిళలు 15 మందికి రూ.23.4 లక్షల చెక్కులను మంత్రి ఆనం అందచేశారు.



చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	130
స్కిన్ చికెన్	234
స్కిన్‌లెస్	260

కోడిగుడ్ల ధర (100): 445

మత్స్యకారుల అభివృద్ధికి చంద్రబాబు కృషి

బిట్రగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతంలోని మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యంగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు కృషి చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకటక్రిష్ణా రెడ్డి తెలిపారు. జువ్వలదిన్నెలోని ఫిషింగ్ హార్బర్ వద్ద శనివారం సాయంత్రం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద లబ్ధిదారులకు మరబోటు పంపిణీ చేశారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి దగుమాటి మరబోటును నడిపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఫిషరీష్ జేడీ నాగేశ్వరావు, ఏడీ శ్రీనివాసులు, నాగేశ్వరావు, చినగోవిందు, శీనయ్య, మత్స్యకార కాపులు ఉన్నారు.

కళాశాల వార్షికోత్సవం

బిట్రగుంట : కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎన్ రెడ్డి, కరస్పాండెంట్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఏవో ఆర్వీ రమణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

రైతుల భూముల రీసర్వే

లింగసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీఆర్ కోట గ్రామంలోని రైతులు, ఆ గ్రామ పరిసర ప్రాంతాలకు చెంది రీసర్వే చేయించుకోని రైతులు ఏప్రిల్ 3వ తేదీ లోపు భూములకు సంబంధించిన పత్రాలు గ్రామ సచివాలయంలో ఇవ్వాలని తహసీల్దార్ ఎస్ సీతామహాలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్రాలు అందించిన రైతుల భూములను రీసర్వే చేయిస్తామని చెప్పారు. ఈమేరకు వీఆర్ కోట గ్రామంలో దండోరా కూడా వేయించినట్టు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రొఫెసర్ శైలజకు అవార్డు



అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ శైలజ

కావలి టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విక్రమసింహపురి విశ్వవిద్యాలయం కావలి పీజీ కళాశాలలో జంతుశాస్త్ర సహ అచార్యులు డాక్టర్ శైలజకు ఔట్‌స్టాండింగ్ ఎడ్యుకేటర్, సైంటిస్ట్ అవార్డు దక్కింది. తమిళనాడు కొయంబత్తూరులో నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్‌ప్రినియర్‌షిప్ డెవలప్‌మెంట్ నిర్వాహకులు శైలజకు అవార్డును ప్రదానం చేయగా శనివారం పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరారెడ్డి శైలజకు అవార్డును అందించి అభినందించారు.

బుడంగుంటలో రక్తదానశిబిరం

కావలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రెడ్‌క్రాస్ జీవితకాల సభ్యులు పలక నందకుమార్‌రెడ్డి, పులిమి మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పట్టణంలోని బుడంగుంటలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 16మంది రక్తదానం చేయగా వారిని రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావులు సత్కరించారు. అనంతరం గిరిజనులకు చీర, దుప్పటి, తువ్వాలు, లుంగీలతో కూడిన దుస్తుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ హరి నారపరెడ్డి, జీ. రామారావు, సాయికుమార్, రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి పదహారోజుల పండుగ

బిట్రగుంట : తాళ్లూరు విశ్వనాథరావు పేట అటవీ ప్రాంతంలోని పురాతన శ్రీవారి నిజపాదాల వద్ద స్వామిఅమ్మవార్ల పదహారోజుల పండుగ శనివారం వైభవంగా జరిగింది. కొండబిట్రగుంటలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి కల్యాణం తరువాత 16 రోజులకు పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్థానిక మహిళల కోలాట భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నసంతర్పణ చేపట్టారు.

కార్యదర్శి తప్పుడు లెక్కలకు అవధుల్లేవ్!

బిట్రగుంట (ఆంధ్రజ్యోతి): బోగోలు పంచాయతీ కార్యదర్శి జహీర్ తప్పుడు లెక్కలకు అవధులు లేవని వైసీపీ మండల కన్వీనర్ వీరరఘు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద సేకరించిన పంచాయతీ ఖర్చుల చిట్టాను విప్పారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు ఉన్నారు.

తెలుగువారి పార్టీ తెలుగుదేశం

కావలి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పట్టణంలోని ముసునూరు టీడీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాగుంటపార్వతమ్మ ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారం చేపట్టి దేశవ్యాప్తంగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించి ఆయావర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించిన నేత ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయాడన్నారు. ఎన్టీఆర్ బాటలో నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్రా భివృద్దికి కృషి చేస్తున్నారన్నారు. అలాగే యువనాయకుడు నారా లోకేష్‌ను ముఖ్యమంత్రిగాచూసే వరకు టీడీపీ కార్యకర్తలందరూ అలుపెరగని పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తికొండ క్రిషోర్, పోతుగంటి అలేఖ్య, జ్యోతి బాబూరావు, పోట్లూరు శ్రీనివాసులు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, మొగిలి కల్లయ్య, తటవర్తి రమేష్, వాసు, యేగూరు చంద్రశేఖర్, దావులూరి దేవ పాల్గొన్నారు.

● జలదంకి (ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ వంటేరు జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణక్రాకలో వేడుకలు జరిగాయి. అలాగే జయచంద్రారెడ్డి గ్రామంలోని పంచాయతీ కార్యాలయ కూడలిలోని పార్టీ స్థూపం వద్ద జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామకమిటీ అధ్యక్షుడు అక్కుల శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కొండాపురం (ఆంధ్రజ్యోతి): గానుగపెంట పంచాయతీలోని ఆదిమూర్తిపురం, సాయిపేటలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలకేంద్రంతో పాటు, భీమవరప్పాడు, సత్యవోలు, చింతలదీవి, తూర్పుపాలెం, పార్లపల్లి, గరిమెనపెంట, కొమ్మి, తూర్పుఎర్రబల్లి, ఉప్పలూరు, గొట్టిగుండాల గ్రామాల్లో కేకులు కట్ చేసి స్థానికులకు పంచారు. కార్యక్రమాలలో నాయకులు పీ.చంద్రబాబునాయుడు, దాసరి అశోక్, నర్రా శివన్నారాయణ, కుంకు మోహనరావు, జాగర్లమూడి శ్రీను, మామిళ్లపల్లి వెంకట రమణయ్య, చాగంటి క్రిష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, ఒరుగంటి మార్కండేయులు పాల్గొన్నారు.



కావలి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి



కొండాపురం: కేకు కట్ చేసి తినిపించుకుంటున్న నాయకులు



లింగసముద్రంలో టీడీపీ జెండా ఎగుర వేస్తున్న మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, తదితరులు

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహిం చారు. శనివారం ఉదయం లింగసముద్రంలో మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు పార్టీ జెండాను ఎగురు వేశారు. పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఆయన మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే ఎర్రారెడ్డిపాలెంలో ఆ పార్టీ అధ్యక్షుడు యు మాధవ, తిమ్మారెడ్డి పాలెంలో నీలం బ్రహ్మరెడ్డి, విశ్వనాధపురంలో ఉన్నం రమేష్, పెంట్రాలలో గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మొగిలిచెర్లలో స్వర్ణ చిన్నా ఇంకా మండలంలోని పలు గ్రామాలలో నాయకులు జెండాలను ఎగురవేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, అడపా నర్సయ్య, ఏ చినకొండయ్య, కిలారి కొండయ్య, మద్దెల రామారావు, కండే మాలకొండయ్య, జంపాల శివప్రసాద్, పి నాగిరెడ్డి, జి బాలనారాయణ, డి సుబ్రహ్మణ్యం, పి బాలకోటయ్య, పి గురునాధం, పులి వెంకటేశ్వర్లు, బి సురేష్, ఎ చినసత్యం, ఎం మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంట: జెండాను ఆవిష్కరిస్తున్న కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు



కందుకూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకు కట్‌చేసి నేతలకు తినిపిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తన స్వగ్రామమైన బడేవారిపాలెం గ్రామంతో పాటు కందుకూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకుల సమక్షంలో దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో, పాత బస్టాండ్ సెంటర్, పోతురాజుమిట్ట, గుర్రంవారిపాలెంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ లక్ష్య సాధనకు, రాష్ట్రాభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని చుండి, అంకభూపాలపురం, వలేటివారిపాలెం, ఉప్పలపాడు, పోకూరు, బడేవారిపాలెం, పోలినేనిచెరువు తదితర గ్రామాల్లో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం వలేటి వారిపాలెం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం మాట్లా డుతూ పేదల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలేటి మధుసూదన్‌రావు, చెరువుపల్లి మాల్యాద్రి, కాకుమాను హర్ష కుమార్, కాకుమాను ఆంజనేయులు, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరావు, సాదు శ్రీలత, గుత్తా తిరుపతయ్య, ఘట్టమనేని చెంచురామయ్య, పైగడ శ్రీనివాసులు, బక్కమంతుల మాల్యాద్రి పంది లక్ష్మీనారాయణ, మానికొండ కొండయ్య శనివారపు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న లక్ష్మీనరసింహం

మొక్కుబడిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

అల్లూరు, (ఆంధ్రజ్యోతి): పేదల కష్టాలను తీర్చేందుకు పుట్టిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని పార్టీ నాయకులు శనివారం మొక్కుబడిగా నిర్వహించారు. పార్టీ అధికారం చేపట్టాక మండల, గ్రామస్థాయి నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఒక్కరూ ముందుకు రాకపోవడంతో కార్యకర్తలు విస్మయానికి గురయ్యారు. కార్యకర్తలను కలుపుకుపోయే నాయకులు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెల కొందని కార్యకర్తలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపే విషయంలో ఎవరూ ఆసక్తి కనపరచకపోవడంతో స్థానికంగా పలు విమర్శలకు దారి తీస్తోంది.

తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు

కలిగిరి, (ఆంధ్రజ్యోతి): పార్టీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, పెద్దపాడులో టీడీపీ రాష్ట్ర రైతుకార్యనిర్వాహక కార్యదర్శి బీవీ.రామారావు, పోలంపాడులో సీనియర్ నాయకులు కల్లూరు చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ జెండా ఎగురవేశారు. చీమల తాతయ్య, బీవీ రామారావు, చంద్రమౌళి, ఊసా మాల్యాద్రి, కాకు మహేష్, స్వర్ణ కొండయ్య, నిశ్శంకర సురేష్, జిర్రా పెదఅంకిరెడ్డి, వెంకట్రావు, నాగిరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

బిట్రగుంట, (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని బజారు కూడళ్లలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ మండల కన్వీనర్ మాలేపా నాగేశ్వరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు ఎల్.సుధీర్‌బాబు, సీహెచ్.వెంకటేశ్వర్లు, డీ.అంజయ్య యాదవ్, రామోహన్‌రెడ్డి, మాధవరావు, ప్రభాకర్, మైనార్టీ నేతలు అహ్మద్‌భాషా, రఫీభాయ్, శీనయ్య, జానకీరామ్, కే.తిరుపతయ్య, ఎన్.రంగయ్య ఉన్నారు.



కలిగిరి: జెండా ఎగురవేస్తున్న టీడీపీ నాయకులు



జలదంకి: ప్రసంగిస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి

● ఉలవపాడు : మండల కేంద్రం ఉలవ పాడులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండాను మండల టీడీపీ అధ్యక్షుడు రాచ గల్లు సుబ్బారావు ఆవిష్కరించి, నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అదే విధంగా కృష్ణాపురం సర్పంచ్ హనుమంతురావు, కరేడు టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు ప్రసాదు, ఆత్మకూరు టీడీపీ నాయకులు కృష్ణ, రాములు, చాగొల్లు పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, వీరేపల్లి, భీమవరం, రామాయ పట్నం, బద్దిపూడి గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఉలవపాడు: పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకుంటున్న కృష్ణాపురం టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

● సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీ

కావలి రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లా డారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ప్రభుత్వం 50శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా యంత్ర పరికరాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు రెండవవిడతలో సబ్సిడీ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన పంటల స్టాల్‌ను, ప్రకృతి వ్యవసాయ కషాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడిఏ నాగరాజు, తహసీ ల్దారు శ్రావణ్ కుమార్, ఎమ్పీడీవో శ్రీదేవి, మండల వ్యవసాయాధి కారి లలిత, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ఏగూరి చంద్రశే ఖర్, టీడీపీ ప్రధాన కార్య దర్శి ఉప్పాల వెంకట్రావ్, చింతం బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సై నారాయణకు టీడీపీ నేతల సన్మానం

లింగసముద్రం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం నారాయణను టీడీపీ నేతలు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగుళూరి చినకొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి మునలయ్య, పెంట్రాల పంచాయతీ క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్ గొల్లపల్లి వెంటకేశ్వర్లు, టీడీపీ నాయకులు మన్నేపల్లి నాగేశ్వరరావు, చిట్టిబోయిన గంగాధర్ పాల్గొన్నారు.



లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నారాయణను సన్మానిస్తున్న టీడీపీ నేతలు

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

● విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు ● ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆసుపత్రిలో పేద లకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కందుకూరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన అన్నిమం దులు అందజేయాలని, బయట నుంచి తెచ్చు కోవాలని రాసివ్వటం చేసినట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలా గే కొందరు విధులకు సకాలంలో హాజరుకావటం లేదని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శి స్తున్నారని ఫిర్యాదులు వస్తున్నందున సరిచేసు కోవాలని సూచించారు. గుండెపోటు బాధితులకు తక్షణం అందించాల్సిన 40వేల రూపాయల విలువైన ఇంజక్షన్లు ఉచితంగా ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా ప్రభు త్వం చర్యలు తీసుకున్నందున ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతల, ఆర్ఎంఓ వెంకటరెడ్డి, డాక్టరు ఇంద్రాణి, మున్సిపల్ కమిషనర్ కె అనూష, అభివృద్ధి కమిటీసభ్యులు గడ్డం మాలకొండయ్య, శిగా తిరుపాలు, ముప్పల భూషయ్య, వంకాయలపాటి మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

జలదంకి: రంజాన్, ఉగాది పర్వదినాలను పురస్కరించుకుని జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు కొట్టే వెంకటేశ్వర్లు మహిళలకు శనివారం జలదంకిలో చీరలు పంపిణీ చేశారు. జనసేన నేత నిమ్మలపల్లి రామ్‌చైతన్య నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందనడానికి పార్టీ నాయకులు చేసే సేవా కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు తోట మురళీ, నాయకులు పాల్గొన్నారు.

ఇక స్లాట్ బుకింగ్!

నిరీక్షణకు చెక్..

- దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం
- వచ్చే నెల 2 నుంచి అమలు

నెల్లూరు (హరనాథపురం), మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : దస్తావేజుల రిజిస్ట్రేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్లాట్ బుకింగ్ (ఆన్‌లైన్ క్యూ మేనేజ్‌మెంట్) విధానం అమలులోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆదేశాలు అందాయి. ఏప్రిల్ 2వ తేదీ నుంచి తొలుత జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ విధానాన్ని ప్రారంభించి దశలవారీగా జిల్లా అంతటా అమలు చేయనున్నారు.

● ప్రస్తుత విధానానికి స్వస్తి

ఇప్పటివరకు దస్తావేజులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొనే పద్ధతి అమలులో ఉంది. ఈ విధానంలో ఉదయం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే సాయంత్రానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందో లేదో తెలియని పరిస్థితి. రిజిస్ట్రేషన్ ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. స్లాట్ బుకింగ్ చేసినప్పుడు వచ్చే సమయం ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకునే వ్యక్తులు హాజరైతే సరిపోతుంది. ప్రస్తుతం భూములు, ఆస్తుల, వివాహాల రిజిస్ట్రేషన్లకు తప్ప మిగిలిన రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్యూ నిర్వహణ సరిగా లేక ముందు వచ్చిన వారికి ముందుగా రిజిస్ట్రేషన్ జరగడం లేదు. దీంతో కంప్యూటర్ ఆధారిత నిర్వహణ విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతికి స్వస్తి పలకనున్నారు. ఆస్తులు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్లు చేయించుకునే వారు ఏప్రిల్ 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది. స్లాట్ బుకింగ్ చేసుకోకుండా నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళితే రిజిస్ట్రేషన్లు చేయరు. స్లాట్ బుకింగ్ సమయం అయిపోయిన తరువాత కార్యాలయానికి వెళ్లినా రిజిస్ట్రేషన్ చేయరు. అంటే 12 గంటలకు స్లాట్ బుక్ చేసుకుని 2గంటలకు వెళితే చేయరు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటల తరువాత వాటికి రిజిస్ట్రేషన్లు చేసే వెసులుబాటు కల్పించారు. జిల్లాలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, సగటున రోజుకు 300 రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. స్లాట్ బుకింగ్ అందుబాటులోకి వచ్చిన తరువాత నిర్ణయించుకున్న సమయంలో రిజిస్ట్రేషన్ చేస్తారు. ఒక గంట వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది.

● రోజుకు 39 స్లాట్స్

రోజుకు ఒక సబ్ రిజిస్ట్రార్ పనిచేసే కార్యాలయంలో 39 స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు చేస్తారు. ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు పనిచేసే కార్యాలయంలో అయితే, 78 రిజిస్ట్రేషన్లు చేస్తారు. గంటకు ఆరు తగ్గకుండా స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు చేయాలని నిర్దేశించారు.

బుక్ చేసుకోవడం ఎలా..

- వెబ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వినియోగదారులు ఆన్‌లైన్ ఫారంలో వివరాలు నింపటం ద్వారా సేవలు పొందవచ్చు. ఫారం నింపిన తరువాత అప్లికేషన్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ఆధారంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని, ఆ సమయానికి కార్యాలయానికి వెళ్లాలి.
- వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవలను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు క్యూఆర్‌కోడ్‌తో ఒక టోకెన్ వస్తుంది. ఆ క్యూర్ కోడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా వెళుతుంది.
- రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌కు ఎలాంటి ఫీజు ఉండదు. కానీ స్లాట్ రద్దు చేసుకుంటే రూ.100 చెల్లించాలి. రద్దు చేసుకున్న స్లాట్‌ను మళ్లీ బుక్ చేసుకుంటే రూ.200 ఫీజు చెల్లించాలి.
- సెలవు రోజులో కూడా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. అయితే, ముందు రోజు సాయంత్రం ఐదు గంటల్లోగా స్లాట్ బుక్ చేసుకోవాలి. సెలవు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రూ.5వేల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- ప్రజలే నేరుగా ఆన్‌లైన్‌లో ఫారం నింపి డేటా ఎంట్రీ చేయటంతో పాటు ఎనీవేర్ విధానంలో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఈ విధానంలో రిజిస్ట్రేషన్ తేదీ ముందు రోజు సాయంత్రం 4 గంటలకల్లా రిజిస్ట్రేషన్ చేయాల్సిన ఆస్తి ఏ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉందో వారికి పంపాలి.
- దస్తావేజు లేఖరులకు, ప్రజలకు శిక్షణ స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు చేసే విధానంపై శనివారం నగరంలోని ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖరులకు, ప్రజలకు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ సింహాద్రి శిక్షణ ఇచ్చారు.



స్లాట్ బుకింగ్ విధానంపై దస్తావేజు లేఖరులకు, ప్రజలకు శిక్షణ ఇస్తున్న జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సింహాద్రి



స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తాం

నెల్లూరులోని ప్రధాన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏప్రిల్ 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తాం. ఈ విధానాన్ని అందరూ వినియోగించుకోవాలి. స్లాట్ బుకింగ్ చేసుకున్న సమయానికి కార్యాలయానికి వస్తే సరిపోతుంది. వేచి ఉండాల్సిన అవసరం లేదు.

- ఐ. విజయరాణి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్



చాలా బాగుంది

రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వ ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుంది. స్లాట్ బుకింగ్ ఫారాన్ని ఈజీగా నింపే వెసులుబాటు ఉంది. రిజిస్ట్రేషన్ చేసుకొనే వారు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేదు.

- పట్నం దుర్గేష్‌బాబు, జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం

ఏసీ బస్‌షెల్టర్ రెడీ!



ఏసీ బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, పక్కన నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు నగరంలో ఏసీ బస్‌షెల్టర్లు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే కార్పొరేషన్ అధికారులు కొన్నింటిని సిద్ధం చేయడంతో గాంధీబొమ్మ కూడలిలోని షెల్టర్‌ను శనివారం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజతో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. నగరంలో 7 బస్‌షెల్టర్లు ఉండగా ఒకటి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. మిగిలిన ఆరు ప్రాంతాల్లోని షెల్టర్లను యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరించి త్వరలో అందుబాటులోకి తీసుకు రానున్నారు. ప్రస్తుతం ఎండలు పెరిగి వేసవితాపం మొదలైన నేపథ్యంలో ఈ షెల్టర్లు నగరవాసులకు ఎంతగానో దోహద పడనున్నాయి. అలాగే రోడ్లు శుభ్రం చేసే నాలుగు వాహనాలను కూడా మంత్రి ప్రారంభించారు.

- నెల్లూరు(సిటీ,ఆంధ్రజ్యోతి)

ట్యాక్స్ చెల్లించి ఆర్థికాభివృద్ధికి సహకరించండి



ఆనందకుమార్‌ను సన్మానిస్తున్న జిల్లా ట్యాక్స్ బార్ అసోసియేషన్ నాయకులు

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక వేత్తలు, వర్తక వాణిజ్య సేవారం గాల సంస్థలు ట్యాక్స్ చెల్లించి దేశ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని ఏపీ కస్టమ్స్ కమిషనర్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ఆనందకుమార్ పుల పాక కోరారు. శనివారం నగరంలోని ఓ హోటల్‌లో ఆయన చార్టెడ్ అకౌంటెంట్లు, పారిశ్రామిక, వ్యాపార వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్, జీఎస్‌టీ ప్రిన్సిపల్ కార్యదర్శిలు దేశంలోని ఉత్పత్తిదారులు, అమ్మకందారులు, సేవారంగాలకు 2025-26 పోస్టు బడ్జెట్‌లో పలు రాయితీలు ఇచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకుని సకాలంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్స్‌లు చెల్లించి జరిమానా, శిక్షల నుంచి బయటపడాలని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు మినహా అన్ని రంగాల్లో జీఎస్‌టీ వసూళ్లు జరుగుతాయని తెలిపారు. గర్భస్థ శిశువు నుంచి మరణించే వరకు ప్రతి ఒక్కరూ పన్ను చెల్లింపు దారులేనని తెలిపారు. జీఎస్‌టీ ప్రారంభించినప్పుడు 60వేల మంది ట్యాక్స్ పేయర్స్ ఉండగా ప్రస్తుతం లక్షా 40వేల మందికి పైగా ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అమరావతి, రైల్వే, రహదారులు, తదితర అభివృద్ధి ప్రాజెక్టులకు కేటాయింపులు చేసిందన్నారు. ఈ కేటాయింపులకు పెట్టుబడులు సేకరించడం, ఉత్పత్తులు పెంచడం, ఉపాధి, రవాణా, తదితర రంగాల ద్వారా జీఎస్‌టీ పెంచడమేనని తెలిపారు. ఇందుకోసం పారిశ్రామిక, వర్తక, వాణిజ్య, రాయితీలు కల్పించిందన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనను సీఎంఆర్ షాపింగ్‌మాల్, చార్టెడ్ అకౌంట్స్ సంఘం, తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్, సీఏ హిమహా సినీ, నెల్లూరు ట్యాక్స్ బార్ అసోసియేషన్ చైర్మన్ పీఏ వీఎంవీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కుష్బూ ఇడ్లీలో బొద్దింక..!

- సర్దుకు పొమ్మన్న హోటల్ సిబ్బంది
- కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా వినియోగదారుడి ఫిర్యాదు



నెల్లూరు(సిటీ), మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి తన కుమారుడితో కలిసి శనివారం ఉదయం రుచికరమైన అల్పాహారం తినాలన్న ఉద్దేశంతో నగరంలోని మద్రాసు బస్టాండ్ వద్దనున్న ఓ ప్రముఖ హోటల్‌కు వెళ్లాడు. కుష్బూ ఇడ్లీ, నెయ్యి పెసరట్టు ఆర్డర్ ఇచ్చాడు. హోటల్ సిబ్బంది అవి రెండూ తెచ్చి టేబుల్‌మీద పెట్టారు. తీరా చూస్తే కుష్బూ ఇడ్లీలో ఆర్డర్ ఇవ్వకుండానే బొద్దింక వచ్చింది. కంగుతిన్న సదరు వినియోగదారుడు అదేంటని సిబ్బందిని ప్రశ్నించాడు. అది మామూలేకానీ సర్దుకుపోండి అన్నారు. అవాక్కైన అతను వెంటనే తన ఫోన్లో నుంచి ఎన్ఎంసీ కమిషనర్ సూర్యతేజకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసి సదరు హోటల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటు కార్పొరేషన్ ఆరోగ్య విభాగం, అటు ఫుడ్‌సేఫ్టీ అధికారులు హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు పూర్తిగా ఆపేశారనడానికి ఈ ఘటన నిలువెత్తు నిదర్శనం.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చర్యలు

● జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు(హరనాథపురం), మార్చి (ఆంధ్రజ్యోతి) : కల్తీ ఆహార పదార్థాలను విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఫుడ్‌సేఫ్టీ అధికారులను ఆదేశించారు. శనివారం వివిధ రకాల నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించే వ్యాపారులు, తయారీదారులు, హోటల్స్ వారిపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడి చేసి నమోదు చేసిన వివిధ కేసులను జేసీ విచారించారు. సంబంధిత వ్యాపారుకు రూ.1.45 లక్షల జరిమానా విధించారని, నాణ్యతా ప్రమాణాలతో వ్యాపారాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫుడ్‌సేఫ్టీ లైసెన్సులు కలిగి వ్యాపారం చేయాలన్నారు.

నెలాఖరు వరకే ధాన్యం కొనుగోలు

ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఈనెలాఖరుతో ముగుస్తుందని జేసీ ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ రబీ ధాన్యం కొనుగోలు ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు రూ.122 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

కోవూరు షుగర్స్‌ను కార్పొరేట్ స్థలాలకు ఎలా ఇస్తారు!?

● మహాధర్నాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



కలెక్టరేట్ వద్ద మహాధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

నెల్లూరు (వైద్యం) మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నెలకొన్న ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నేతలు, కార్యకర్తలు కలెక్టరేట్ వద్ద శనివారం మహాధర్నా నిర్వహించింది. ముందుగా నగరంలోని వీఆర్‌సీ క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మంచినీరు, డ్రైనేజీ, దోమల బెడద వంటి ఎన్నో సమస్యలతో నిత్యం ప్రజలు సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న సహకార చక్కెర కర్మాగారం స్థలాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అనకాపల్లి తర్వాత సహకార చక్కెర కర్మాగారం ఉన్నది కోవూరులోనేనని ప్రజలతో ముడిపడి ఉన్న ఈ కర్మాగార స్థలాన్ని అమ్మాలని చూడటం సరికాదని చెప్పారు. వెంటనే దీన్ని పునరుద్ధరిస్తే రైతులు తిరిగి చెరకు సాగుచేస్తారని, కార్మికులకు ఉపాధి కలుగుతుందని అన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్టు టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల పెరుగుదలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి కత్తిశ్రీనివాసులు, మోహన్‌రావు, చంద్ర రాజగోపాల్, ప్రసాద్, సూర్యనారాయణ, కాయం శ్రీనివాసులు, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, షాహినాబేగం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 4,60,469

వలేటివారిపాలెం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 4,60,469 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేవీ సాగర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్‌ల ద్వారా రూ. 6,150, కుంకుమార్చన ద్వారా రూ. 16,080, తలనీలాలు ద్వారా రూ. 17,200, వాహన పూజలు ద్వారా రూ. 1,380, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 1,30,900, స్థలపురాణం పుస్తకాలు విక్రయం ద్వారా రూ. 720, రూము అద్దెలు ద్వారా రూ. 24,570, కవర్లు ద్వారా రూ. 3,300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 1,48,935, అన్నదానం ద్వారా రూ. 1,01,227, విరాళముల ద్వారా రూ. 10 వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ డీసీ సాగర్‌బాబు తెలియజేశారు.

నెల్లూరులో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు

● సీఎండీ సంతోష్‌రావు



రేబాలవారివీధిలో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీఎండీ సంతోషరావు

నెల్లూరు(జడ్పీ), మార్చి 29(ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరంలో 132కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు విద్యుత్ సంస్థ సీఎండీ సంతోషరావు తెలిపారు. శనివారం నెల్లూరుకు వచ్చిన ఆయన మంత్రి నారాయణను కలిసి నగరంలో త్వరలో ఏర్పాటు చేసే పనులను వివరించారు. అనంతరం పలుప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీబొమ్మ దగ్గర కంటైనర్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎస్పీడీసీఎల్‌లో ఇది తొలి కంటైనర్ సబ్‌స్టేషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ విజయన్, ఈఈలు బాలచంద్ర, శ్రీధర్, పరంధామయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రికి గోటితో ఒలిచిన తలంబ్రాలు



భద్రాద్రికి పయనమైన కోటి తలంబ్రాలు

కలిగిరి, మార్చి29(ఆంధ్రజ్యోతి): సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒడ్లు ఒలుపు-శ్రీరాముని పిలుపు కార్యక్రమంలో భాగంగా గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలకు శనివారం పట్టణంలోని కలిగిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం వాటిని ప్రత్యేక కళశాలల్లో నింపి కలిగిరమ్మ ఆలయం నుంచి కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. 41రోజు దీక్షతో కలిగిరి, వింజమూరు, కొండాపురం, జలదంకి మండలాల నుండి వచ్చి అశేష భక్తజనంతో సమరసతసేవా ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కోటి తలంబ్రాలను తరలిస్తున్నట్లు చెప్పారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని భద్రాచలం, ఒంటిమిట్ట దేవాలయాల్లో జరుగనున్న కళ్యాణ మహోత్సవంలో వీటిని వినియోగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ కర్రా భాస్కర్, కదిరి రంగారావు, స్రవంతి, అంజమ్మ, ప్రసాద్‌రెడ్డి, శ్రీహరినాయుడు, రమాదేవి, రాణెమ్మ మాలేపాటి మల్లిఖార్జున, మాల్యాద్రినాయుడు, హరిగోపాల్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్ సేవ



రాపూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీ దేవి, చెంచు లక్ష్మీ దేవికి ఊంజల్ సేవను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకార మండపానికి తీసుకొచ్చి అక్కడ తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. నిత్యకల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని వేడుకగా జరిపారు. ఉగాది పర్వాదినాన పెంచలకోనలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

నీళ్లకే కాదు.. రక్తానికీ కొరతే!



- వేసవిలో తగ్గనున్న నిల్వలు
- బ్లడ్ దొరక్క ఎంతోమందికి ప్రాణాపాయం
- 60శాతం అవసరాలు తీర్చేది రెడ్‌క్రాసే..
- ఎండల్లో వారి సేవలకు విఘాతం
- విద్యాసంస్థలకు సెలవులతో దాతలూ కరువే !

నెల్లూరు (వైద్యం) మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వేసవిలో సాగు, తాగునీటికే కాదు... రక్తం కొరత కూడా తీవ్రంగానే ఉంటోంది. రోగులకు సకాలంలో రక్తం దొరక్క ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కొంతవరకు రక్తం అవసరాలు తీర్చే విద్యార్థులు ఎండాకాలంలో సెలవుల కారణంగా అందుబాటులో ఉండరు. జిల్లా వ్యాప్తంగా 50 వేలమంది రక్తదాతలు ఉండగా, ఇందులో యువత, విద్యార్థులు 30వేల మందికిపైగా ఉన్నారు. కాగా ఇండియన్ రెడ్‌క్రాస్ రక్తనిధి జిల్లాలోని 60 శాతం రోగుల రక్తం అవసరాలను తీరుస్తున్నది. ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధితోపాటు నారాయణ, అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బ్లడ్ బ్యాంక్‌లు కూడా ఏటా వేల యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నాయి. కావలి, ఆత్మకూరు, ఉదయగిరి ఏరియా ఆసుపత్రులలోని బ్లడ్ బ్యాంక్ లు రెడ్‌క్రాస్ సాయంతో రక్తాన్ని సేకరిస్తున్నాయి. నగరంలో నేవా బ్లడ్‌బ్యాంక్, నెల్లూరు బ్లడ్ బ్యాంక్, విజయ బ్లడ్‌బ్యాంక్ లు కూడా రక్తం సేకరిస్తున్నాయి. వేసవిలో స్వచ్ఛందంగా దాతలు రక్తం ఇచ్చే అవకాశం లేకపోవటంతో పలువురు రోగులు శస్త్రచికిత్సలను వాయిదా వేసుకుంటున్నారు. జిల్లాలో ఏటా 40 వేల యూనిట్ల రక్తం అవసరం కాగా, 30 వేల యూనిట్లు మాత్రమే వస్తున్నది. ప్రతిఏటా మార్చి నుంచి జూన్ వరకు రక్తం కొరత ఎక్కువగా ఉంటుందని పలువురు రక్తనిధి నిర్వాహకులు తెలియచేస్తున్నారు.

● 100లో 15 మంది రక్తం ఇస్తేనే..

జిల్లాలో రక్తం అవసరాలను తీర్చేందుకు ప్రతి 100 మందిలో 15 మంది రక్తదానం చేయాలి. అయితే ప్రస్తుతం ఐదుగురు మాత్రమే రక్తదానం చేస్తున్నారు. ఇక వేసవి లో రక్తం ప్రతి 100 మందిలో ఇద్దరు మాత్ర మే రక్తం ఇస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో జీజీహెచ్ రక్తనిధి బాధ్యతలను ప్రస్తుత అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణమూర్తి చేపట్టే వారు. ఆయన హయాంలో రక్తదాన శిబిరా లతో పాటు రక్తదాతలు స్వచ్ఛందంగా ఆసుపత్రిలోని రక్తనిధికి వచ్చి రక్తదానం చేసే వారు. అయితే ప్రస్తుతం జీజీహెచ్ రక్తనిధి కూడా రెడ్‌క్రాస్‌పైనే ఆధార పడుతున్నది.



రక్తదాన శిబిరాలను ప్రోత్సహిస్తున్నాం

వేసవిలో రక్తదానం చేసేవారు చాలా తక్కువగా ఉంటారు. అయితే రెడ్‌క్రాస్ రక్తనిధి ద్వారా రక్తం అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నాం, ప్రత్యేక రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. వేసవిలో రాష్ట్రంలోనే జిల్లా రక్తం సేకరణలో ముందుంటుంది.

- వాకాటి విజయకుమార్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్, నెల్లూరు



శస్త్రచికిత్సలు వాయిదా

వేసవిలో దాతలు తక్కువమందే రక్తదానం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో సకాలంలో రక్తం చిక్కక కొన్ని శస్త్రచికిత్సలను వాయిదా వేసుకునే పరిస్థితి. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ ప్రసవాలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఇందులో కొంతమందికి అత్యవసరంగా రక్తం అవసరమవుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రసవాలకు దాతలు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలాగే మిగిలిన శస్త్రచికిత్సలకు అవసరమైన రక్తం అందించేందుకు దాతలు ముందుకు రావాలి.

- డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు